

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

దేశంలో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు ఇప్పటికీ తీవ్రసమస్యగా వుంది. ఫ్యామిలీ ఒక యూనిట్ గా మనం పాలసీలు తీసుకురావాల్సి వుంటుంది. తద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందుతుంది. ఇవన్నీ జరగాలి అంటే విజన్ తో పాటు మంచి లీడర్ షిప్ కూడా వుండాలి. పబ్లిక్ పాలసీలు అనేవి నా హృదయానికి దగ్గరగా వుండే అంశం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# పిపిపిపి ఫార్ములాయే ఏపికి సంజీవని



**3 దశాబ్దాల క్రితమే చంద్రబాబు రూపొందించిన విజన్**
**నాడు 200 ఎకరాల్లో హై టెక్ సిటీకి బీజం ..**
**నేడు15 వేల ఎకరాల సైబరాబాద్ మహానగరం గా మారిన వైనం**
**అదే క్రమంలో అమరావతికీ ప్రణాళిక**
**అమరావతిని కమ్మేసిన క్షుద్ర రాజకీయ మేఘాలు**
**కుదేలైన రాష్ట్ర అర్థిక వ్యవస్థ**
**పిపిపిపి తోనే పేదల జీవితాల్లో వెలుగు**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మస్తిష్కం నుంచి ఆవిర్భవించిన పిపిపిపి ఫార్ములా ఇప్పుడు రాష్ట్రానికి సంజీవనిలా మారనున్నది. ప్రస్తుత పరిస్థితిలో చంద్రబాబు విజన్ రాష్ట్రానికి ఎంతో అవసరమన్న భావన అన్ని వర్గాల ప్రజలలో వ్యక్తం అవుతున్నది. ప్రభుత్వము, ప్రజలు, ప్రయివేటు వ్యక్తులు భాగస్వామ్యంతో అభివృద్ధి నమూనా రూపకల్పన చేయటమే పిపిపిపి ప్రధాన ధ్యేయం. ఈ విధానంలో తొలిసారిగా మూడు దశాబ్దాల క్రితమే కేవలం 200 ఎకరాల విస్తీర్ణంలో చంద్రబాబు హై టెక్ సిటీ కి బీజం వేశారు. అది శరవేగంగా అభివృద్ధి చెంది దాదాపు 15 వేల ఎకరాల విస్తీర్ణంలో సైబరాబాద్ గా రూపు దిద్దుకున్నది. ప్రస్తుతం సైబరాబాద్ లో ఉద్యోగాలు చేస్తున్న లక్షలాదిమంది యువతకు వారు అనుభవిస్తున్న ఉద్యోగ జీవితం వెనుక చంద్రబాబు అవిశ్రాంత శ్రమ దాగి వున్న విషయం తెలియక పోవచ్చు. అయినప్పటికీ తన ముందుచూపు లక్షలాదిమంది ఉపాధి కల్పించటంతో పాటు ఒక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దన్నుగా వుండటం చూసి చంద్రబాబు ఎంతో గర్వంగా

IIలో

# నంద్యాల అసెంబ్లీలో యువగళానికి పోటెత్తిన జనం!



శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజుల పాటు విజయవంతంగా సాగిన యువగళం పాదయాత్ర 101వరోజు కొత్తపల్లి శివార్లలో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. పాదయాత్ర నంద్యాల పరిధిలోకి ప్రవేశించగానే యువగళానికి జనం పోటెత్తారు. భారీగా తరలివచ్చిన జనంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. నంద్యాలకు వెళ్లే ప్రధాన రహదారిపై కిలోమీటరు పొడవునా యువనేత కోసం జనం బారులు తీరారు. కార్యకర్తలు, అభిమానుల నినాదాలు, బాణాసంచా మోతలతో యువనేతకు అపూర్వస్వాగతం పలికారు. అడగడుగునా హారతులతో మహిళల నీరాజనాలు పట్టగా, కార్యకర్తలు యువనేతపై పూలవర్షం కురిపించారు. జై లోకేష్... జై తెలుగుదేశం నినాదాలతో యువగళం హెూరెత్తింది. భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలతో ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు

Iలో

**లింగమనేని భూములు - వాస్తవాలు**

VIలో VIIలో






# ఇదో రకం సైకో చర్య

అధికార 'అహం' శ్రుతిమించి రాగాన పడింది. పవిత్రమైన దైవ సన్నిధిని సైతం అధికార పార్టీ నాయకులు తమ దర్పం ప్రదర్శించేందుకు వేదికగా ఉపయోగించుకుంటున్నారు. ప్రఖ్యాతిగాంచిన తిరుపతి గంగమ్మ గుడి ఆవరణలో ఒక బోర్డును గమనిస్తే వారెంతగా బరితెగించారో అవగతం అవుతోంది. అధికార పార్టీ అధినేత పేరులోని మొదటి అక్షరం, పక్కనే ' గన్ ' అర్థం వచ్చేలా తుపాకీ బొమ్మను పూలతో అలంకరించటం అందర్నీ విస్మయ పరచింది. చివరకు దేవుళ్ళకూ అధికార బెదిరింపులు, హెచ్చరికలు తప్పటం లేదన్నమాట. ఈ విధమైన ప్రదర్శన కొంతమంది అధికార పార్టీ నాయకుల సైకో చర్యలకు పరాకాష్ట అని చెప్పవచ్చు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ దుర్మార్గపు పాలనను వ్యతిరేకిస్తూ లోకేశ్ యువగళం పాదయాత్రను 100 రోజులు పూర్తిచేసుకోని సైకో పాలనకు ముగింపు పలికి టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన ప్రోగ్రామింగ్ కమిటీ



మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులు శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి పర్యవేక్షణలో జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గం లో మే 18, 19 తేదీలలో ఉన్న నేపథ్యంలో ప్రణాళికా ఏర్పాట్లు గురించి సమావేశమై క్షుణ్ణంగా చర్చించారు. ఈ పర్యవేక్షకులతో పాటుగా రాబిన్ శర్మ టీమ్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పాట్నూరు వెంకట రత్నాజీ, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు) తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన బుద్ధా వెంకన్న



శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో ఉన్న నేపథ్యంలో ప్రణాళికా ఏర్పాట్లు గురించి ఉత్తరాంధ్ర నియోజకవర్గాల ఇంఛార్జ్ బుద్ధా వెంకన్న సమావేశమై చర్చించారు. ప్రధానంగా చంద్రబాబు బహిరంగ సభా ప్రాంగణం యొక్క స్థలము, కొత్తూరు శివాలయం నుండి దేవి గుడి వరకు రోడ్ షో రూట్ మ్యాప్, చంద్రబాబు మే 18 తేదీ రాత్రి బస చేసే శిరికి గ్రీన్ సిటీలో ఉన్న రూమ్ పెసిలిటీ, ట్రాఫిక్, పోలీస్ భద్రతా నియంత్రణా చర్యలు, అంతర్జాలము వంటి సాంకేతిక పరికరాలు వివిధ అంశాల మీద లలిత కుమారిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధా వెంకన్నతో పాటుగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పీలా శ్రీనివాసరావు, అనకాపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాబిన్ శర్మ టీమ్, శృంగవరపుకోట మండలం పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, క్లస్టర్ ఇంఛార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, టౌన్ పార్టీ అధ్యక్షులు కె.మల్లేశ్వరరావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శృంగవరపుకోట మండలం టిడిపి నాయకులు విస్తృత సమావేశం



శృంగవరపుకోట మండల కేంద్రంలో ఉన్న సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సమిష్టి కార్యాచరణలతో జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి మన నియోజకవర్గానికి వస్తున్నా మన ప్రియతమ నాయకుడు చంద్రబాబుని మే 18 తేదీన కొత్తవలస మండలం, చింతలపాలెం వద్ద ఘన స్వాగతం పలికేందుకు, బహిరంగ సభ, రోడ్ షో కు తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండలం పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, క్లస్టర్ ఇంఛార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, టౌన్ పార్టీ అధ్యక్షులు కె.మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి: అయ్యన్న



కేంద్రమంత్రి అశోకగజపతి రాజుని మర్యాదపూర్వకంగా కలసిన కోళ్ల లలిత కుమారి

విజయనగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోకగజపతి రాజుని శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కలిసారు. అనంతరం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సమిష్టి కార్యాచరణలతో జరుగుతుందని, కావున ఈ కార్యక్రమానికి

## అశోక గజపతిరాజుతో కోళ్ల లలిత కుమారి భేటి



విజయనగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోకగజపతి రాజుని శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కలిసారు. ఈ సందర్భంగా విలేకర్లతో మీడియా సమావేశంలో కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సమిష్టి కార్యాచరణలతో జరుగుతుందని, కావున ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లాకు వస్తున్నా మన ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడుకి మే 18 తేదీన కొత్తవలస మండలం, చింతలపాలెం వద్ద ఘన స్వాగతం పలికేందుకు జిల్లాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, టీడీపీ మండల అధ్యక్షులు బొద్దల నరసింగరావు, టౌన్ ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గంట పోలు నాయుడు, టీడీపీ నాయకులు కర్రోతు నర్సింగరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళంకు సంఘీభావంగా 8 కి.మీ పాదయాత్ర

కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 100 రోజుల్లో 1250 కిలోమీటర్లు చేరుకున్న సందర్భముగా గరుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి నాగూరు గ్రామం వరకు 8 కిలోమీటర్లు సంఘీభావం పాదయాత్రలో మాజీ మంత్రి విజయరామరాజు టీడీపీ ఇంచార్జి జగదీశ్వరితో పాటుగా ఐదు మండలాల నాయకులు టీడీపీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని యువగళం పాదయాత్రకు నారాలోకేష్‌కి సంఘీభావం తెలియజేశారు.

## విజయవాడలో ఎన్టీఆర్ శతజయంతికి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలి: నెట్టెం



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా తెలుగువారి ఆత్మగౌరవ ఉత్సవాల్లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా ప్రతీచోట ఈ సంవత్సర కాలంగా ఉత్సవాలు నిర్వహించాలని మాజీమంత్రి, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధిష్టానం పిలుపు మేరకు విజయవాడ ఆటోనగర్‌లోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయం ఆవరణలో ఈనెల 18న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మినీ మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ఈ వేడుకల్లో గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని రఘురామ్ పిలుపునిచ్చారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



యువగళం పాదయాత్ర 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాదరణ చూసి వైసీపీ నాయకులకు గుండెల్లో దడ పట్టుకుంది

- నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ మంత్రి



రాజమండ్రిలోని శుభమస్తు కళ్యాణ మండపం లో మాజీమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప గారి ఆధ్వర్యంలో మహానాడు "ఫుడ్ కమిటీ" సమావేశం నిర్వహించారు. ఈ నెల 27,28 తారీకుల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఫుడ్ మెనూపై కమిటీ సభ్యులు చర్చించుకున్నారు.



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భాన సంఘీభావంగా రంపచోడవరం నియోజకవర్గంలో ఇర్లపల్లి నుండి రంపచోడవరం ఫారెస్ట్ ఠాణా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రా వేణుగోపాలరాయుడు, వంతల రాజేశ్వరి, శీతంశెట్టి, 11 మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# పోలవరంలో యువగళంకు సంఘీభావ యాత్ర



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 100 రోజులకు చేరుకున్న సందర్భంగా పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొయ్యలగూడెం టౌన్ లోని సబ్రమనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. కొయ్యలగూడెం ప్రధాన సెంటర్ లోని తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల విడుదల అయిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన పుప్పాల నాగేశ్వరరావు కుమార్తె హర్షవర్ధిని జిల్లా పరిషత్ హైస్కూల్ జగన్నాధపురంలో విద్యనభ్యసించి 577 మార్కులు సాధించి మండలంలో మొదట స్థానం సాధించిందని కన్వీనర్ బొరగం శ్రీనివాసులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పాదయాత్రలో ముఖ్య అతిథిగా నియోజకవర్గం పరిశీలకులు కోళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొరగం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అనే అసమర్ధుడు పాలన వలన రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నారనీ ప్రజలకు అండగా ఉండాలని యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, మొగపర్తి సాంబాబు, ములిశెట్టి నాగేశ్వరరావు, సుంకవల్లి సాయికృష్ణ, అమరవరపు అశోక్, నాయుడు రామకృష్ణారావు గౌడ్, బొడ్డు కృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు జ్యేష్ఠ రామకృష తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలగుప్తంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



ఉప్పలగుప్తం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగేల నానాజీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు అధ్యక్షతన జరిగిన "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని, పెరిగిన ధరలను నియంత్రణలో తేవడానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర పై వస్తున్న ప్రజల ఆదరణ చూసి వైసీపీ నాయకులకు గుండె దడ పట్టుకుందని. కచ్చితంగా ఈ రాష్ట్రని బాగు చేసే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి,ఉప్పలగుప్తం తెలుగు దేశం పార్టీ మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ పెయ్యాల దుర్గారావు,రవణం మధు, తదితరులు పాల్గొన్నారు.

# వేయని రింగ్ రోడ్డులో క్విడ్ ప్రోకో ఎలా జరుగుతుంది?: నక్కా ఆనంద్ బాబు

అనాడు జలయజ్ఞంలో ధనయజ్ఞంపై ప్రజాదృష్టి మళ్లించడానికి చంద్రబాబుపై 26 సభా సంఘాలు, సిబిడి కేసులు పెట్టారు. రుజువులు చూపలేక పోయినందున వాటిని కోర్టులు కొట్టివేసినవి. నేడు లాండ్, శాండ్, వైన్, మైన్‌లలో లూటీపై ప్రజాదృష్టిని డైవర్ట్ చేయడానికి అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ అంటూ దుష్ప్రచారం చేశారు. వీటికి రుజువులు చూపనందున ఇన్ సైడ్ ట్రేడింగ్ కేసును హైకోర్టు కొట్టివేసింది. ఇది బాధితులు లేని కేసని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. తాజాగా వివేకా హత్యలో అవినాష్ రెడ్డి అరెస్ట్, తాడేపల్లి ప్యాలెస్ పాత్రపై రాబోయే చర్చను డైవర్ట్ చేయడానికి అమరావతిలో లేని, వేయని రింగ్ రోడ్డులో క్విడ్ ప్రోకో అంటూ చట్టవిరుద్ధమైన జీవో 89 విడుదల చేశారు. చట్ట, ప్రజా ప్రయోజనప్రాతిపదిక లేని జీ.ఓ.89 న్యాయస్థానంలో నిలవదని జగన్‌కి తెలిసీ రాజకీయ దుష్ప్రచారం కోసమే అక్రమ జీ.ఓ. విడుదల చేయించారు. సాక్షి మీడియాతో పాటు జగన్ కుటుంబ ఆస్తుల్ని ఈడీ అటాచ్ చేసింది కాబట్టి ఎదుటి వారికి ఆ మరకలు అంటించేందుకు లింగమనేని గెస్ట్ హౌస్ పై అటాచ్ మెంట్ నాటకం ఆడుతున్నారు. చంద్రబాబు, నారాయణ, లింగమనేని రమేష్ లపై తప్పుడు కేసులు పెట్టారు.

**ఇన్నర్ రింగ్ రోడ్డు- వాస్తవాలు:**

ఇన్నర్ రింగ్ రోడ్డు అమరావతి మాస్టర్ ప్లాన్‌లో భాగం. మాస్టర్ ప్లాన్‌ని ఖరారు చేయడానికి అప్పటి ఉన్నతాధికారులు అభ్యంతరాలకు అవకాశం కల్పించారు. అభ్యంతరాలు స్వీకరింపబడి వాటిని మెరిట్ ఆధారంగా అవి పరిష్కరించబడ్డాయి. అభ్యంతరాల పరిష్కారంపైన ప్రజలు ఎటువంటి ఫిర్యాదు చేయలేదన్నారు. లింగమనేని కుటుంబానికి అమరావతి ప్రాంతంలో ఉన్న భూమి 1986-2014 మధ్య కాలంలో కొనుగోలు చేసినవి. రాష్ట్ర విభజన తరువాత లింగమనేని ఆస్తులు కొనుగోలు చేయలేదని. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ కారణంగా లింగమనేని కుటుంబం 14 ఎకరాల భూమిని కోల్పోయింది. లింగమనేని భూములు ప్రతిపాదిత ఇన్నర్ రింగ్‌రోడ్డుకు 4 నుంచి 10 కి.మీ దూరంలో ఉన్నాయనేది వాస్తవం. ఆయన ఆస్తులు ఇన్నర్ రింగ్ రోడ్డుకు అనుకుని లేవు అని అన్నారు. లింగమనేని ఏ విధంగా అయాచితంగా లబ్ది పొందాడో ఫిర్యాదుదారుడైన వైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదు. సి.ఐ.డీ కూడా వారు చేస్తున్న ఆరోపణలకు తగు సాక్ష్యాధారాను చూపలేకపోతున్నారు. జగన్ మెప్పుకోసమే తప్పుడు కేసులు పెట్టారు. గత ఏడేళ్లలో లింగమనేని ఆస్తులపై ఏ ప్రయివేటు వ్యక్తికూడా ఫిర్యాదు చేయలేదు. గతంలో గుడ్డిగా జీఓలపై సంతకాలు పెట్టిన ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను జగన్ కుటుంబం జైలుకు పంపిన విషయాన్ని నేడు గుడ్డిగా సంతకాలు పెట్టే అధికారులు గుర్తుపెట్టుకోవడం మంచిదని, ఇన్నర్ రింగ్ రోడ్డుతో కూడిన మాస్టర్ ప్లాన్‌ను రిట్ పిటీషన్ నెం.13203/2020లో గౌరవ హైకోర్టు సమర్థించింది. ఇప్పుడు ఆ కేసు సుప్రీం కోర్టులో ఉంది. సబ్ జుడీషియస్ గా ఉన్న రమేష్ ఆస్తిని అటాచ్ చేయడం చట్టం ముందు నిలవదని జగన్‌కి తెలిసి కూడా రాజకీయ దుష్ప్రచారం కోసమే అటాచ్ మెంట్ నాటకం ఆడుతున్నాడని. చంద్రబాబు నివాసం ఉంటున్న భవనం ఆయన పేరున రిజిస్టర్ చేయలేదని జీవోలో పేర్కొన్నారు. ఆ గెస్ట్ హౌస్‌కు ఓనర్ లింగమనేని అయినప్పుడు అందులో చంద్రబాబు క్విడ్ ప్రోకో ఎలా ఉంటుందనే విజ్ఞత లేకుండా తప్పుడు జీవో ఇచ్చారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ప్రజాప్రయోజనం ఏమీలేదు.



జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కొందరు కళంకిత పోలీసు అధికారులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. నీలిమీడియాలో పుంఖానుపుంఖాలుగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఏప్రిల్ 27న ఆళ్ల రామకృష్ణారెడ్డి ధాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ను అనుసరించి క్రైమ్.నం. 16/22 ను రిజిస్టర్ చేశారు. ఈ అక్రమ కేసులో గౌవర హైకోర్టు సెప్టెంబర్ 6న నారాయణ వగైరాలకు బెయిల్ మంజూరు చేసి ఉన్నది. ఒక అబద్ధాన్ని పదేపదే తిప్పించి మళ్లించి చెప్పడం జగన్ రెడ్డి ట్రేడ్ మార్క్ రాజకీయం. ఇన్నర్ రింగ్ రోడ్డు కాగితాల మీదనే ఉన్నది. భూమిపై రోడ్డు నిర్మించలేదు. పైగా సుప్రీంకోర్టులో ఉన్నది. ఇందులో క్విడ్ ప్రోకో ఎలా జరుగుతుందా అని ప్రశ్నించారు. అమరావతిలో జగన్ ఇల్లు కట్టుకున్నారని, చంద్రబాబుకు సొంత ఇల్లు లేదని వైకాపా నేతలు ఎన్నోసార్లు విమర్శలు చేశారు. ఇప్పుడు దానికి విరుద్ధంగా జీఓలు ఇవ్వడం, వైకాపా నేతలు మాట్లాడటం అబద్ధాలకు, రాజకీయ కక్షలకు పరాకాష్ట కాదా అని ప్రశ్నించారు. తన నేరాలు, కుంభకోణాలు కప్పిపెట్టుకునేందుకు జగన్ ఎదుటివారికి తన అవలక్షణాల్ని అంటకట్టడాన్ని ప్రజలు విశ్వసించరు, సహించరు. జగన్ వికృత క్రీడను ఆపలేకపోతే ప్రజాకోర్టులో దోషిగా నిలబడక తప్పదు. గుడ్డిగా జీఓలు విడుదల చేసే కళంకిత అధికారులు చట్టంముందు నిలబడక తప్పదు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



మైలవరానికి మంచినీళ్లు ఇవ్వలేరా? మైలవరంలో పంచాయతీ ఉందా? దోమలకు మందు కొడుతున్నారా? వచ్చేనెల నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 400 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తాను

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# యువగళంతో జగన్ వెన్నులో వణుకు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకుల్లో వణుకు పుడుతోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. లోకేశ్ పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి చౌత్రసెంటర్, కళామందిర్ సెంటర్, గడియార స్తంభం సెంటర్, అడ్డ రోడ్డు, పురుషోత్తమపట్నం, శాంతినగర్, ఆది ఆంధ్ర కాలనీ, భావనారుషినగర్, సుగాలి కాలనీ, సాంబశివనగర్, కృష్ణానగర్‌ల మీదుగా నడుస్తూ పాదయాత్రగా సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను ప్రారంభించినప్పటి నుండి అధికార వైసీపీ పార్టీ నేతల వెన్నులో వణుకు మొదలైందని, ఓటమి భయంతో వైసిపి నేతలు అభద్రత భావంలో పడిపోయారని తెలిపారు. లోకేష్ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటూ ఈ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను తెలియజేస్తున్నారని తెలిపారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా నిరాటంకంగా 100 రోజులు పాదయాత్ర పూర్తి చేసుకున్న లోకేష్ గారి పాదయాత్రకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాల్సిన అవసరం ఉన్నదని ప్రత్తిపాటి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్ ధరలు, పెంచిన ఆర్టీసీ చార్జీలు, కరెంటు చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఆస్తి పన్ను, నీటి పన్ను, చెత్త పన్నులు, ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనం దుర్భరమైందని ప్రత్తిపాటి తెలిపారు. ఇసుక, మద్యం, గనులు వంటి వనరులన్నింటిని వైసీపీ నేతలు సమిష్టిగా దోచుకుంటున్నారని తెలిపారు. స్థానిక మంత్రి కూడా ఇక్కడ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం నుండి నెలవారి మామూళ్ళు అందుకోవడానికి ఏజెంట్లను నియమించుకున్నారని, గ్రావెల్ మాఫియా, రేషన్ మాఫియా, లిక్కర్ మాఫియా లను నడపడానికి తన సొంత మనుషులనే నియమించుకున్నారని తెలిపారు. పేదలకు ఇళ్ల కార్యక్రమంలో భాగంగా పసుమర్తి భూములు కొనుగోలులో అవినీతి, ఎడవల్లి, మురికిపూడి గ్రామాలలో దళితుల భూములను గ్రానైట్ గనుల కోసం పెద్ద ఎత్తున కాజేసి కోర్టు నోటీసులు అందుకున్న ఘనత స్థానిక మంత్రి దేనని తెలిపారు. ఆమె ప్రజలకు అందుబాటులో కాదు కదా, కనీసం వారి సొంత పార్టీ వారికి కూడా అందుబాటులో ఉండదని తెలిపారు. ఈ నియోజకవర్గానికి నాలుగు సంవత్సరాలలో తానుగా సాధించింది ఏమిటో చెప్పుకోవడానికి ఏమి లేదు అని తెలిపారు. కాబట్టి ప్రజలు కూడా ఈ అసమర్థ ప్రభుత్వ నిర్ణయాల పట్ల విసిగిపోయారని, అందుకే లోకేష్ యువగళం పాదయాత్రకు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సంఘీభావ యాత్ర విజయవంతం పట్ల ప్రత్తిపాటి పార్టీ నేతలకు, కార్యకర్తలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు.



## మహిళలపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గం

నందిగామ : నందిగామ పట్టణం డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో వైసిపి గూండాల దాడిలో గాయపడిన లక్ష్మీ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను స్థానిక తెదేపా నేతలతో కలిసి మంగళవారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరులపాడు మండలం బోడవాడలో టిడిపి సానుభూతిపరురాలైన లక్ష్మి తిరుపతమ్మ, ఆమె కుటుంబ సభ్యులపై వైసీపీ గుండాలు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గర్భవతి అని కూడా చూడకుండా విచక్షణా రహితంగా దాడి చేసిన వైసీపీ సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వైసీపీ నాయకులు గొడవలు సృష్టించి వాళ్ళ ఇష్టానుసారంగా దాడులకి తెగబడుతున్నారని, దీనికి అధికారులు కూడా వత్తాసు పలకడం శోచనీయమన్నారు. వీరులపాడు మండలం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం అధికార పార్టీ నాయకులు మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా భాదితులపై కేసు పెట్టి వేధించటం దారుణమన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ టిడిపి తరపున న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# దుష్టపాలన పోవాలి

రాష్ట్రంలో దుష్టపాలన పోయి మంచిరోజులు రావాలని, దివాళా తీసిన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మైలవరంలో నిర్వహించిన యువగళం సంఘీభావ పాదాయాత్రను విజయవంతం చేసినందుకు దేవినేని ఉమా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, అధికారమదంతో వైసిపి నాయకులు పోలీసులతో తప్పు చేయిస్తున్నారని అన్నారు. ఈనెల 27న రాజమండ్రిలో మహానాడు ప్రజాప్రతినిధుల సభ,



15 లక్షల మందితో బహిరంగ సభ జరగనుందని, విజయవాడ ఆటోనగర్ పార్టీ కార్యాలయంలో ఈనెల 18వ తేదీన మినీ మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.



లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో అచ్చంపేట మండలం వేల్పూర్ గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి క్రోసూరు గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావంగా యాత్ర చేశారు.



నందిగామ నియోజకవర్గ ఇంచార్జ్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కంచికచర్ల మండలం పరిటాల దగ్గర నుంచి కంచికచర్ల టౌన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు యువగళం పాదయాత్ర విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.



## మొబైల్ అన్న క్యాంటీన్ ఏర్పాటు

గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద దేవినేని అపర్ణ ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ఏర్పాటు మంగళవారం ఏర్పాటు చేశారు. గన్నవరం టీడీపీ పరిశీలకుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. పార్టీ నాయకులు జాస్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



పేదవాడి గుండెచప్పుడు దిశగా యువగళం పాదయాత్ర 100 రోజుల్లో 34 నియోజకవర్గాల్లో, 32 బహిరంగ సభలు, 80 మండలాల్లో, 500 గ్రామాల్లో విజయవంతంగా కొనసాగుతోంది.
- పరిటాల సునీత, మాజీ మంత్రి

# పక్కా వ్యూహంతో ఎన్నికలకు వెళ్దాం



వచ్చే సార్వత్రిక ఎన్నికలకు పక్కా వ్యూహంతో ముందుకెళ్లాలని ప్రతి కుటుంబం, ప్రతి ఓటర్‌కు సంబంధించిన సమాచారం మన వద్ద ఉండాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జీలతో ఆమె కీలక సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని పరిటాల స్వగృహంలో జరిగిన సమావేశానికి అన్ని మండలాల క్లస్టర్ ఇంచార్జీలు హాజర్యయారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలు ఇక ఎంతో దూరం లేదని నాయకులంతా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు తరలిరండి**

మడకశిరలో జరిగే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు.

# యువగళంకు సంఘీభావంగా లోకేశ్‌తో పాదయాత్రలో పాల్గొన్న సాయి కల్యాణి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజి మంత్రివర్యులు, యువనేత, నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం, బండి ఆత్మకూరు లోకేశ్ యాత్రలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావంగా ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి కళ్యాణి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన, ఎన్ని కేసులు పెట్టి అడ్డుకోవాలని చూసినా వర్షాలను సైతం లెక్కచేయకుండా మండుటెండలోను నిర్విరామంగా దిగ్విజయంగా కొనసాగుతున్న యువగళం పాదయాత్ర 100 రోజులు చేరుకున్న సందర్భంగా క్యాంప్ సైటులో లోకేష్‌కు సాయి కళ్యాణి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా సాయి కల్యాణి స్పందిస్తూ, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రతి అడుగులో పేదవాడి గుండెచప్పుడు దిశగా 100 రోజుల్లో 34 నియోజకవర్గాల్లో, 32 బహిరంగ సభలు, 80 మండలాల్లో, 82 మాట-ముచ్చట సమావేశాలు, 500 గ్రామాల్లో కొనసాగిందని పేర్కొన్నారు.

# విద్యుత్ ఘాతకంతో నష్టపోయిన పొగాకు రైతులను పరామర్శించిన కన్నబాబు



నెల్లూరుపాళెంలో మూడు పొగాకు బ్యార్నిలు దగ్ధం కావడంతో కన్నబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెల్లరేగడంతో నెల్లూరు పాలెం వద్ద హజరత్తయ్యా, కామాక్షయ్య లకు చెందిన పొగాకు బార్నీలు, చెక్కులు మూడు పొగాకు బార్నీలు దగ్ధమై సుమారు 80 లక్షల మేర ఆస్తి నష్టం నష్టం వాటిల్లిందని రైతులు, స్థానిక ప్రజలు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు కన్నబాబుకి తెలియజేశారు. ప్రమాద వివరాలను రైతులను అడిగి తెలుసుకొని పొగాకు బోర్డు అధికారులు, విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి ప్రమాద వివరాలు తెలియజేసి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావ పెంచలరావు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చంద్ర వెంకట సుబ్బారాయుడు, 22వ వార్డు కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, తెలుగు యువత నాయకులు చెరుకూరు తిరుపతి నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర నాయుడు, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ భాషా, మాదాల మస్తాన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సుజల పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణ వాసులకు సురక్షిత నీటిని (మినరల్ వాటర్) అందించాలన్న సంకల్పంతో ఎన్టీఆర్ సుజల ప్లాంట్‌ను పేట పట్టణానికి 2018లో మంజూరు చేయడం జరిగింది. ఎంపీ గ్రాంట్స్, సిఎస్ఆర్ ఫండ్స్ నుండి 2.93 కోట్లు ప్లాంట్ నిర్మాణానికి మంజూరు చేయించి, పట్టణంలోని శివారు ప్రాంతాల్లోని 17 ప్రాంతాలను ఎంపిక చేసి వాటర్ అవుట్ లెట్లను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ వారికి, పేట మున్సిపాలిటీకి నాడు జరిగిన ఒప్పందంలో భాగంగా రోజుకు 0.5



మిలియన్ లీటర్లను ప్లాంటుకు సరఫరా చేయవలసిన వున్నదన్నారు. నీటి సరఫరా నిలిచిపోయిన నాటి నుండి ప్లాంట్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నప్పటికి అధికార పక్షం నేతలు చోద్యం చూస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. గత సంవత్సరం ఇదే నెలలో నేను స్వయంగా ప్లాంట్ పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తే నా పై అక్రమంగా స్థానిక మంత్రి, ఒక దళిత మహిళ అధికారిని అడ్డుపెట్టుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయించారు. పట్టణ ప్రజలకు మినరల్ వాటర్ అందించాలన్న కనీస బాధ్యత మరచి ప్లాంట్ ను సర్వ నాశనం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ప్లాంట్ కు నీరు అందించాలని డిమాండ్ చేశారు.

## రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు



బేతంచర్ల మండలం, కొమ్మురి కొట్టాల గ్రామంలో మంత్రి బుగ్గన తన మైనింగ్ కార్యకలాపాల కోసం బలవంతంగా రైతుల పచ్చని పొలాల్లో రోడ్డు ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఈ విషయంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటానికి సైతం వెనుకాడ బోమని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి హెచ్చరించారు. కొమ్మురి కొట్టాల గ్రామంలో పొలాల్లో రస్తా విషయమై మంత్రి బుగ్గన తన అనుచరులను రైతులపై ఉసిగొలిపి దాడులు చేయడానికి ప్రయత్నం చేశారని, ఈ తరహా చర్యలకు పాల్పడితే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల అధ్యక్షులు ఎల్లనాగయ్య, ఉన్నాం చంద్రశేఖర్, ఉన్నాం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధమైన వారిని ప్రభుత్వం పెద్ద మనసుతో ఆదుకోవాలి: అబ్దుల్ అజీజ్



నెల్లూరు రూరల్ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామం హరిజనవాడలో ప్రమాదవశాత్తు దగ్ధమైన పూరి గుడిసెను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. ఈ ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తమ సర్వస్వాన్ని ఇంటిని పోగొట్టుకున్న మస్థానయ్య పెంచాలమ్మలకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రమాదంలో మనుషులకు ఏమీ కాలేదని, కానీ వారు సంపాదించి దాచుకున్న సర్వస్వం మొత్తాన్ని కోల్పోయారని, ప్రభుత్వం తరపున వారిని పెద్ద మనసుతో ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజా నాయుడు, పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, మాతంగి కృష్ణ, ఉయ్యాల జగన్, బిలుం శ్రీనివాసులు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, ఎర్రయ్య, నరసింహులు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



గూడూరు నియోజకవర్గం క్లస్టర్ 11- యూనిట్ -53 పరిధిలోని ఈశ్వరవాక గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఐటిడిపి సభ్యులు నాగార్జున, స్థానిక యువత తదితరులు నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ నాయకుల అరాచకాలతో అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నా వారందరికీ తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తోంది.

- పరిటాల శ్రీరామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి

# పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్కర్నీ విస్మరించం: శ్రీరామ్



ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ భేటీ అయ్యారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో మంది నాయకులు ఇక్కడ ధైర్యంగా నిలబడ్డారని, అటువంటి నేతలకు ఎప్పటికీ పార్టీ మరచిపోదని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రవాండ్లపల్లి, సానేవారిపల్లి, దొరిగిల్లు, గాండ్లవారిపల్లి, పీసీ రేవు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ నాయకుల అరాచకాలతో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని వారందరికీ మనం అండగా నిలవాలన్నారు. గతంలో వైసీపీ నాయకులను నమ్మి ఇక్కడి ప్రజలు ఓట్లు వేసి మోసపోయారన్నారని, కొందరు నాయకులు గ్రామాల్లో పెత్తనం చేస్తూ టిడిపి సానుభూతిపరులనే కాకుండా వైసీపీ శ్రేణులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి వారికి అన్ని వారికి ఏ కష్టం వచ్చినా.. మేమున్నామనేది మరవద్దని శ్రీరాం సూచించారు. ముదిగుబ్బ మండలంలో వైసీపీ నాయకుల అరాచకాలను, వారు నిర్మించుకున్న కోటలను కూల్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని శ్రీరామ్ అన్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పని చేయాలని సూచించారు.

# ప్రజలే మా బలం ప్రజల కోసమే యువగళం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగ పాదయాత్రకు సాంఘీభావంగా సత్యవేడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ హెలెన్ హేమలత మధనంబేడు గ్రామంలో జగన్ వద్దు లోకేష్ ముద్దు అనే నినాదాలతో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, గడియార స్తంభం దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి ప్రజలే మా బలం ప్రజల కోసమే యువగళం అంటూ పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం గంగమ్మకు పూజలు నిర్వహించారు.



# జమ్మలమడుగులో యువగళంకు సంఘీభావంగా పాదయాత్ర



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి 100 రోజులు పాదయాత్ర పూర్తయిన సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, దేవగుడి నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ, శివనాథ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మద్దూరి రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉపధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో యువగళంకు జననీరాజనాలతో సంఘీభావ యాత్ర

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు చేసుకున్న సందర్భంగా కమలాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీరాజనాలు, మంగళ హారతులతో ప్రారంభమైన సంఘీభావ పాదయాత్ర ప్రారభించారు. ఈ పాదయాత్రకు దారి పొడవునా భారీగా వేలాది సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అధికారంలోకి రావడం ఖాయం



అన్నమయ్య జిల్లా రాజంపేటలో నారా లోకేష్ పాదయాత్ర 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజంపేటలో సంఘీభావంగా రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల రాయుడు, రాజంపేట టీడీపీ పార్లమెంట్ ఇంచార్జీ గంటా నరహరి టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూచివారి పల్లె ఎన్టీఆర్ విగ్రహం నుంచి పట్టణ వీధుల వెంబడి కొత్త బోయిన పల్లె మహాలక్షుమ్మ గుడి వరకు పాదయాత్ర నిర్వహించారు. నారా లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా 100 రోజులు పూర్తి చేసుకోవడం పట్ల టీడీపీ ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల రాయుడు, రాజంపేట టీడీపీ పార్లమెంట్ ఇంచార్జీ గంటా నరహరి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం ఖాయమని భత్యాల చెంగలరాయుడు ఎమ్మెల్యే గా,తాను ఎంపీగా అత్యధిక మెజార్టీ తో గెలవడం ఖాయమని రాజంపేట టీడీపీ పార్లమెంట్ ఇంచార్జీ గంటా నరహరి తెలిపారు.



మడకశిరలో జిల్లాస్థాయిలో రేపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న బహిరంగ సభ వేదికను ఏర్పాట్లను పరిశీలించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బికె పార్థసారథి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అబ్జర్వర్ నరసింహులు యాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మడకశిర నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం: తెలుగుయువత



కడప జిల్లా తెలుగుయువత అధ్యక్షులు పుత్తా యల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తెలుగుయువత సమీక్షా సమావేశంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుపాల్గొని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ను విజయవంతం చేయలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తేజ రెడ్డి, నాగరాజు, జియా ఉద్దీన్, ఓబుల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పార్లమెంట్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## రాయచోటి మినీ మహానాడు వేడుకలలో దొమ్మాలపాటి రమేష్



యన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని జిల్లాల వారీగా నిర్వహిస్తున్న మినీ మహానాడు కార్యక్రమం అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్, రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుప్పం మండలం మల్లన్నూరు గ్రామ పంచాయితీ పర్తి చేను గ్రామంలో ఏనుగుల దాడిలో మృతి చెందిన ఉష కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, స్థానిక టిడిపి నాయకులు పీసీ సాంబశివమ్ మాజీ ఎంపీపీ, కుప్పం రూరల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కుప్పం అర్బన్ అధ్యక్షుడు రాజకుమార్, కుప్పం మాజీ ఎంపీపీ డాక్టర్ వి వెంకటేష్, రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధావ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పీలేరు నియోజకవర్గం ఇన్‌చార్జ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంఘీభావ పాదయాత్రను పీలేరు టౌన్ చిత్తూరు రోడ్ మోడల్ కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నుండి మోడల్ కాలనీ, బాపూజీ నగర్ వరకు నిర్వహించారు.

# నంద్యాల అసెంబ్లీలో యువగళానికి పోటెత్తిన జనం!

- కొత్తపల్లి శివార్లలో యువనేతకు అపూర్వ స్వాగతం
- శ్రీశైలం నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన పాదయాత్ర

(మొదటి పేజి తరువాయి)



నిలచిపోయాయి. బండి ఆత్మకూరు క్యాంప్ సైట్ లో ఎన్ఎంఆర్/ట్రైమ్ స్కేల్ ఉద్యోగులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. అధికారంలోకి వచ్చాక వారి సమస్యలు పరిష్కరిస్తామని, ఎన్ఎంఆర్/ట్రైమ్ స్కేలు ఉద్యోగులు చేసే పోరాటానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనతంతరం పార్నెపల్లిలో రోడ్డుపక్కన పంచర్లు వేస్తున్న హుస్సేన్ బీ అనే వృద్ధురాలిని కలిసి ఆమె సాధకబాధకాలు తెలుసుకున్నారు. తనకు హజ్ యాత్రకు వెళ్లాలని ఉందని ఆమె చెప్పగా, సొంత ఖర్చులతో పంపిస్తానని యువనేత చెప్పారు. అనంతరం కొత్తపల్లి వాసులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. 101వరోజు యువనేత లోకేష్ 10.8 కి.మీ. దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు మొత్తం 1293.8 కి.మీ.మేర యువగళం పాదయాత్ర పూర్తయింది. 102వరోజు యువగళం పాదయాత్ర పూర్తిగా నంద్యాల పట్టణంలో కొనసాగనుంది.



**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**
**పీకమీద కత్తిపెట్టి భూములు లాగేసుకున్నారు!**
**-గ్రీన్ కో ప్రాజెక్టు నిర్వాసితుల ఆవేదన**

పాణ్యం నియోజకవర్గం పిన్నాపురానికి చెందిన గ్రీన్ కో ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయిన రైతులు



యువనేత లోకేష్ ను కలసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంకట్రాముడు అనే రైతు మాట్లాడుతూ... మా అన్నదమ్ములకు 12ఎకరాల పొలం ఉంటే గ్రీన్ కో ప్రాజెక్టు వారు ఇప్పటికే 10ఎకరాలు లాగేసుకున్నారు. ఇంకా 3ఎకరాలు మిగిలి ఉంటే అది కూడా ఇవ్వాలని మానాన్నపై వత్తిడి తెస్తున్నారు. పొలం ఇవ్వకపోతే పొక్లయినర్ తో ఇల్లు కూల్చేస్తామని బెదిరిస్తున్నారు. పోలీసులతో తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. మార్కెట్ ధర ప్రకారం మాకు పరిహారం ఇవ్వకుండా ఇచ్చింది తీసుకొని భూములు ఖాళీచేయాలని వత్తిడి తెస్తున్నారని వాపోయారు. మరో రైతు వెంకటరమణ తమ గోడు విన్పిస్తూ... నాకు నలుగురు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారు. నాకున్న 8ఎకరాల్లో 4ఎకరాలు గ్రీన్ కో ప్రాజెక్టుకు లాగేసుకున్నారు. న్యాయబద్ధమైన పరిహారం ఇవ్వాలని అడిగినందుకు తప్పుడు కేసులు పెట్టారు. మేము భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నాం. భూములు తీసుకునే సమయంలో ఇళ్లస్థలాలిచ్చి, ఇళ్లు నిర్మించి ఇస్తామని, తర్వాత పట్టించుకోలేదు. పరిహారం కూడా కొందరికి రూ.7లక్షలు, మరికొందరికి రూ.11లక్షలు,



ఇంకొందరికి రూ.13లక్షలు ఇచ్చారు. మాకు న్యాయం చేయాలని కోరాడు. గ్రీన్ కో బాధిత రైతులకు అండగా నిలుస్తామని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.



**ఎన్ఎంఆర్‌ల పోరాటానికి అండగా నిలుస్తాం**

న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం ఎన్ ఎం ఆర్, టైమ్ స్కేల్ ఉద్యోగులు చేసే పోరాటానికి అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం



పాదయాత్ర సందర్భంగా మంగళవారం శ్రీశైలం నియోజకవర్గం బండిఆత్మకూరు శివారు క్యాంపు సైట్ లో కర్నూలుజిల్లా ఎన్ఎంఆర్, టైమ్ స్కేల్ ఉద్యోగులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఎన్ఎంఆర్, టైం స్కేలు ఉద్యోగులుగా 3 దశాబ్ధాలుగా సేవలందిస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో మా సంఖ్య 10వేలు ఉండగా, కొందరు అనారోగ్యానికి గురై మరణించారు, మరికొందరు పదవీవిరమణ చేశారు. ప్రస్తుతం 4,365మంది ఫుల్ టైం, 380మంది పార్ట్ టైంగా సేవలందిస్తున్నాం. తెలంగాణా రాష్ట్రంలో పంచాయితీరాజ్, విద్య అటవీశాఖల్లో పనిచేస్తున్న మా సహచర సిబ్బంది (1993కి పూర్వం పనిచేస్తున్నవారు)ని క్రమబద్ధీకరించారు. గత ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మమ్మల్ని పర్మినెంట్ చేస్తామని చెప్పారు. సర్వీసు క్రమబద్ధీకరణ సకాలంలో జరగకపోవడంతో 30సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ అనారోగ్యానికి గురై మరణించిన సిబ్బంది కుటుంబాలు ఎటువంటి బెనిఫిట్స్ అందక రోడ్డున పడుతున్నారు. 25-11-1993 నాటికి విధుల్లో ఉండి పదేళ్ల సర్వీసు ఉన్న పార్ట్ టైమ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి. 25-11-1993 నాటికి ముందుగానే నియమితులై సర్వీసు క్రమబద్ధీకరణ కాకుండానే పదవీవిరమణ చేసిన వారి కుటుంబాలకు గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలి. సర్వీసు క్రమబద్ధీకరణ కాకుండా మరణించిన ఎన్ఎంఆర్, టైం స్కేలు ఉద్యోగుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగం ఇవ్వాలి అని వారంతా లోకేష్ కు విన్నవించారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగులను దారుణంగా మోసగించారు. అధికారం కోసం రకరకాల హామీలు ఇచ్చి, వంచించిన సిఎం ఆ తర్వాత అందరినీ నట్టేట ముంచాడు. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి ప్రశాంతంగా జీవించే పరిస్థితులు లేవు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఎన్ఎంఆర్, టైమ్ స్కేలు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



**యువనేత లోకేష్ సమక్షంలో పార్టీలో చేరికలు**

శ్రీశైలం నియోజకవర్గం పార్నెపల్లిలో వైసిపి సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి నేతృత్వంలో 400 కుటుంబాలు యువనేత నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. రాఘవరెడ్డి, మురళీధర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులకు లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసిపి అరాచకపాలనపై విసుగుచెంది ఎంతోమంది టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించేందుకు ఎవరు కలిసి వస్తామన్నా టిడిపి స్వాగతిస్తుందని లోకేష్ చెప్పారు. పార్నెపల్లిలో కొత్తగా పార్టీలో చేరిన నేతలు ఇన్ చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో సీనియర్లతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.



**యువనేత లోకేష్ ను కలిసిన కొత్తపల్లి గ్రామప్రజలు**

నంద్యాల నియోజకవర్గం కొత్తపల్లి గ్రామప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామ పొలాల్లోనికి వెళ్ళాలంటే దార్లు లేవు. పొలాలకు వెళ్లే పుంతరోడ్ల నిర్మాణం చేపట్టాలి. గత ప్రభుత్వంలో కేటాయించిన ఎన్ టీఆర్ గృహాలకు ఇప్పటికీ బిల్లులు పూర్తి చెల్లించలేదు. మా గ్రామంలో స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు నిర్మించాలి. మా గ్రామంలో ముస్లింల కోసం ఈద్గా నిర్మించాలి. మా గ్రామంలో పసుపు పంట అధికంగా పండిస్తున్నాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక మద్దతు ధర ఇవ్వడంలేదు. మా గ్రామంలో నీటి సమస్య చాలా ఉంది. దానిని పరిష్కరించాలి. మురుగు కాలువలు లేకపోవడంతో, వర్షాకాలంలో నీరు నిలిచి విష జ్వరాల బారిన పడుతున్నాం. 1వ కిలో మీటర్ కేసీ కెనాల్ వాటర్ లైన్ ను - (తూము) మా గ్రామానికి కేటాయించాలి.



# పిపిపిపి ఫార్ములాయే ఏపికి సంజీవని

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తుంటారు. అప్పట్లో చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 ఎంతో హేళన కు గురయింది. దేశంలోనే కాకుండా. విదేశాలలో సైతం కొంతమంది నాయకులు విజన్ 2020 ని హేళన చేసినవారే. అయినా చంద్రబాబు చెక్కుచెదరని ఉక్కు సంకల్పంతో విజన్ 2020 ని సాకారం చేశారు. అప్పుడు యావత్ ప్రపంచం దిగ్భ్రమకు గురయింది. అప్పటి వరకు రాజకీయ నాయకుల పట్ల ప్రజలకున్న భావన మారిపోయింది. ఒక రాజకీయ నాయకుడు ఇంత దార్శనికత కలిగి వుంటారా? అన్న చర్చకు ఆస్కారం. ఏర్పడింది. ఏదేమైనా చంద్రబాబు తన విజన్ తో పాలకులకు సరికొత్త ప్రామాణికాలు నిర్దేశించారు. అప్పటివరకు చంద్రబాబు విజన్ 2020 ని అవహేళన చేసిన ప్రపంచ దేశాధినేతలు ఆంధ్రప్రదేశ్ కు క్యు కట్టారు. చంద్రబాబుతో కరచాలనాలు ఇచ్చేందుకు తహతహలాడారు. అదే క్రమంలో రాష్ట్రం విడిపడిన అనంతరం పిపిపిపీ పద్ధతిలో రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చంద్రబాబు పై వున్న అపార విశ్వాసంతో రాజధాని నిర్మాణం కోసం ఒక్కరూపాయి ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా 33 వేల ఎకరాలు సేకరించగలిగారు. రాజధాని నిర్మాణంలో భూములు ఇచ్చిన రైతులను భాగస్వాములను చేశారు.



కులమతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వారి భూములను స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. చంద్రబాబు అధికారంలో కొనసాగి వుంటే ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా బహుజన, ప్రజా, రైతు రాజధాని ఏర్పడి వుండేది. అయితే క్షుద్ర రాజకీయపు కారుమేఘాలు అమరావతిని కమ్మేసాయి. ప్రస్తుతం అమరావతికి రాజకీయ గ్రహణం పట్టింది. ఆ గ్రహణం విడిచే శుభఘడియ తెలుగు ప్రజ ఎదురుచూస్తోంది.

**అధికారమే పరమావధిగా భావించే రాజకీయ నాయకులకు**

చంద్రబాబు రూపొందించిన పిపిపిపి విధానం లో ఆంతర్యం అంటుబట్టక పోవచ్చు, అయితే ఆ విధానం ఔన్నత్యాన్ని, అది చూపే ప్రభావాన్ని తక్కువ అంచనా వేయలేమని విద్యావంతులు. మేధావులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం తలకు మించిన అప్పుల భారంతో కుంగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టాలంటే, ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా, ప్రజల పై పన్నుల భారం మోపకుండా ఆర్థిక స్వావలంబన పెంపొందించుకోవల్సిన అవసరం ఎంతైనా వుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అందుకు వున్న ఏకైక మార్గం చంద్రబాబు దార్శనికత మాత్రమే. ఇప్పటికే పలు విశ్వవిద్యాలయాలలో ' పబ్లిక్ పాలసీ ' ల పైన పాఠ్యాంశాలు రూపొందించారు. రాజకీయ పార్టీలు సాధారణంగా ఒక ప్రాంతం లేదా కులం వంటి వాటిని ప్రాతిపదికగా తీసుకుని ప్రణాళికలు రూపొందించుకుంటాయి. అయితే కాలం కంటే వేగంగా ఆలోచించే చంద్రబాబు దృక్పథం విభిన్నంగా వుంటుంది. ఒక కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ప్రణాళిక రూపొందించాలనేది చంద్రబాబు యోచన. ప్రతి కుటుంబం జీవన ప్రమాణాలు పెంపొందించుకునే విధంగా సూక్ష్మ ప్రణాళిక రూపొందించాలనే దిశగా చంద్రబాబు కసరత్తు జరుపుతున్నారు. చంద్రబాబు ప్రణాళిక ఆచరణ లోకి వచ్చాక రాష్ట్రంలో తలసరి ఆదాయం ఊహించని విధంగా మారిపోగలదని ఆర్థిక నిపుణుల అంచనా.ఆ శుభ తరుణం కోసం రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజానీకం ఎదురుచూస్తోంది.











# నిత్య స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్






- కువైట్ లో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు
- ఏపీ నుంచి తరలివెళ్లిన పులువురు టీడీపీ ముఖ్య నేతలు

తెలుగునాట ప్రతి ఇంటా నిత్యం ఏదో ఒక రూపేణా వినిపించే పేరు ఎన్టీఆర్. నిత్య స్ఫూర్తి ప్రధాతగా భావితరాలకు నిండైన తెలుగుదనం ఎన్టీఆర్. ఇక రాజకీయాల్లో అయితే 90 ఏళ్ళ రాజకీయ కురువృద్ధుల నుండి ముప్పై ఏళ్ళ యువనేత వరకు పలవరించే మాట 'అన్నగారు'. అన్ని తరాలకు ఆయన అన్నగారే. ఎవరైనా తన జీవితంలో ఏదో ఒక రంగంలో విజయవంతమవుతారు. కానీ మన ఎన్టీఆర్ ముప్పై మూడేళ్ళ సినీ జీవితంలో ఎన్నో రికార్డులు సృష్టించారు. ప్రశంసలు అందుకున్నారు. వెండితెర వేలుపుగా పూజలు అందుకున్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా కీర్తించబడ్డారు" అని ఎన్.ఆర్.ఐ టీడీపీ కువైట్ అధ్యక్షుడు నాగేంద్రబాబు అక్కిలి, గల్ఫ్ కౌన్సిల్ అధక్ష్యులు రావి రాధాకృష్ణలు పేర్కొన్నారు. గత శుక్రవారం కువైట్‌లో నిర్వహించిన శకపురుషుడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు, టీడీపీ మహానాడు కార్యక్రమాలను ఎన్.ఆర్.ఐ టీడీపీ సభ్యులు వెంకట్ కోడూరి, పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లి మరోతు పరివేక్షణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏపీ నుంచి పలువురు టీడీపీ నేతలు తరలివెళ్లారు. ఆన్‌లైన్ ద్వారా టీడీపీ పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానా యుడు, వేమూరి రవికుమార్‌లు ఎన్.ఆర్.ఐ సభ్యులతో ప్రత్యేకంగా ముచ్చటించి తమ సందేశాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కువైట్ టీడీపీ అధ్యక్షులు నాగేంద్రబాబు అక్కిలి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న అయినప్పటికీ మహానాడు పేరుతో పార్టీ పండుగగా ఘనంగా నిర్వహించేది మాత్రం ఎన్టీఆర్ జన్మదినం నాడేనని అన్నారు. రాజకీయ చైతన్యం కలిగిన ఇంకో తరం ఎన్టీఆర్ రాజకీయ సంచలనాల గురించి... తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ పరిరక్షించిన తీరు గురించి మాట్లాడుతుందని, రాబోయే తరాల వారికి స్ఫూర్తి నింపేలా ఎన్టీఆర్ జీవితాన్ని పాఠ్యపుస్తకాల్లో తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు ప్రజలకు సేవ చేసి వారి ఋణం తీర్చుకోడానికి ఆరుపదుల వయసులో రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్... రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని అన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం రగిలించడంతో పాటు, బడుగులకు రాజ్యాధికారం ఇచ్చారు. మహిళలకు హక్కులు పంచారు. పేదలకు సంక్షేమం అందించారు. తెలుగువారి చరిత్ర చెప్పుకున్నంత కాలం ఎన్టీఆర్ స్థిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హజరైన వారిలో గుడివాడ టీడీపీ నేత రావి వెంకటేశ్వర్‌రావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సింగారెడ్డి గోవర్ధన్‌రెడ్డి, టిడిపి కడప నియోజకవర్గం ఇంచర్జ్, అమీర్ బాబు, గౌరవఅతిదులు టిడిపి బద్వేల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి రితేష్‌రెడ్డి, టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాఫ్ రాజు, టిడిపి తెలుగుదేశం పార్టీ మదనపల్లె నియోజకవర్గం నాయకులు రామినేని జయరాంనాయుడు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి సజ్జా అజయ్, రాజంపేట పార్లమెంట్ తెలుగుయువత యువత అధ్యక్షులు టి.నవీన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన విందులో పసందైన తెలుగు వంటకాలు ఘుమఘుమలాడాయి.

# మహనీయులకు మరణం లేదు

- లండన్‌లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు
- కోడెల జయంతి వేడుకల్లో పాల్గొన్న కోడెల శివరామ్
- అంబరాన్ని తాకిన వేడుకలు




ప్రపంచ నలుమూలలలో నేడు తెలుగువారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ ఆత్మగౌరవాన్ని కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల గుండెల్లో నందమూరి తారకరమారావు చిరస్థాయిగా నిలిచిపోతారని ఆ మహనీయుడికి మరణం లేదని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు 75వ జయంతి వేడుకలు లండన్‌లోని ఎన్నారై విభాగం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. టీడీపీ లండన్ విభాగం నాయకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి కోడెల శివరాంకు అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో కోడెల శివరామ్ పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అనేది ఒక విద్యాలయం వంటిదని, అటువంటి పార్టీలో తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో పాటు అనేకమంది రాష్ట్రస్థాయి నేతలు ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించారని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా తెలుగు వారందరూ ఏకం కావాలి తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఒకటిగా ఉండాలి అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో తాను ఒక కార్యకర్తగా ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోడెల శివప్రసాదరావును ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసి మానసికంగా క్షోభ పెట్టిందన్నారు. కోడెల వారసుడిగా ప్రజల పక్షాన నిలబడి కోడెల శివప్రసాదరావు ఆశయాలను కొనసాగించేందుకు ఎంత దూరమైనా మొండిగా నిలబడతానని శివరామ్ స్పష్టం చేశారు. కోడెల కుటుంబంపై ఎన్ఆర్ఐ విభాగం తెలుగుదేశం పార్టీ నాయకులు చూపిస్తున్న ప్రేమను రాగాలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని, ప్రతి ఒక్క కార్యకర్తకు తాను రుణపడి ఉంటానని యువనేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి తీసుకు రావాలి అనే నినాదంతో పార్టీ కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అందుకు ఎన్నారై విభాగం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా కృషిచేసి సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి దోహదపడాలని యువనేత డాక్టర్ కోడెల శివరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నారై విభాగం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక లండన్ ప్రాంతంలోని విదేశీయులు, తెలుగువారు కూడా ఆశ్చర్యపోయే విధంగా నిర్విరామంగా బాణాసంచా కాల్చి జయంతి వేడుకలు అంబరాన్ని తాకేలా నిర్వహించారు.

చైతన్యరథం

# బీసీలను అణచివేసేలా జగన్ కుట్రలు : కొల్లు రవీంద్ర





బీసీలను అణచివేసేలా జగన్ రెడ్డి కుట్రలు ఎన్టీఆర్, చంద్రన్న ప్రోత్సాహంతోనే బీసీలకు రాజకీయ అవకాశాలు నాయీ బ్రాహ్మణ, పెరిక సాధికార సమితుల శిక్షణా కార్యక్రమంలో కొల్లు రవీంద్ర అన్నారు. బీసీలు రాజకీయాల్లో ఈ స్థాయిలో ఉండడానికి నాడు ఎన్టీఆర్ తీసుకున్న కల్పించిన రిజర్వేషన్లు, రాజకీయ అవకాశాలు, తర్వాత చంద్రబాబు నాయుడు అందించిన ఆర్థిక, సామాజిక ప్రోత్సాహమే కారణం. బీసీల్లో నాయకత్వాన్ని పెంచాలి, తద్వారా వారి సామాజిక వర్గంలోని వెనుకబాటుతనాన్ని పారద్రోలేందుకు తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు కంకణబద్ధులై ఉన్నారని బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి ఆధ్వర్యం లో నాయీ బ్రాహ్మణ, పెరిక సాధికార సమితుల సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆది నుండి బీసీల అభ్యున్నతే లక్ష్యంగా పని చేసింది. వారిని ఆర్థికంగా ఎదిగేలా చేసినపుడే అసలైన స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మి పని చేస్తోంది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విజన్ 2020 అంటే కొందరు ఆశ్చర్యం గా చూశారు. కొందరు హేళన చేశారు. కానీ నాడు రూపొందించిన విజన్.. హైదరబాద్‌ను ప్రపంచంలో అగ్రస్థాయి నగరాల జాబితాలో 65వ స్థానంలో నిలిపింది. మరో 10ఏళ్లలో టాప్ టెన్ లో నిలవడం తథ్యం. అదే రీతిలో అమరా వతిని, రాష్ట్రాన్ని నిలపాలని చంద్రబాబు భావించారు. కానీ జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. ముందుకు వెళ్లనీయక పోగా, వెనక్కి నెట్టారు. ఏపీని చూసి పక్క రాష్ట్రాల నాయకులు నవ్వే పరిస్థితికి తెచ్చారు. అందుకు ఇక్కడ కులాల పేరుతో జగన్ రెడ్డి చేస్తున్న రాజకీయమే కారణం. జగన్ రెడ్డి చేస్తున్న అరాచ కాలను, జగన్ రెడ్డి సోషల్ మీడియా మాఫియా చేసే దుష్ప్రచారాలను గ్రామ గ్రామాన చర్చించాలి.

జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిద్దాం. బీసీలంతా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలి. జరుగుతున్న అన్యాయా న్ని, ఏం చేస్తే మేలు జరుగుతుందో గుర్తించి, సమస్యల పరిష్కారానికి సాధికా ర సభ్యులే నాయకులుగా నిలవాలి. కుల వృత్తులు, చేతివృత్తుల్ని దశాబ్దాలుగా చులకన చేశారు. కానీ ఇప్పుడు వాటికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డిమాండ్ గుర్తించి శిక్షణ ఇప్పించాలి. నైపుణ్యం పెంచి ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేలా ఏర్పాటు చేద్దాం. జిల్లాల వారీగా బీసీల సమస్యలు తెలుసుకునేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసి రాష్ట్రంలోని బీసీలందరినీ ఏకం చేద్దాం. నాయీ బ్రాహ్మణులను ఏమీ అనకపోయినా, ఏదో అన్నారు అన్నట్లు క్రియేట్ చేసి జగన్ రెడ్డి బీసీలను దగా చేశారు. ఇప్పుడు కూడా బీసీలను టీడీపీకి దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. పెరిక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని చంద్రబాబు ఎమ్మెల్యేగా చేస్తే.. జగన్ రెడ్డి తోట చంద్రయ్య అనే టీడీపీ కార్యకర్త గుండెలపై కూర్చొని వైసీపీ జెండా మోయాలన్నా.. నిరాకరించినందుకు గొంతు కోసి చంపారు. కష్టబడేవారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందనే విషయాన్ని మరచి పోకూడదు. గ్రామ స్థాయిలో కులాలను బలోపేతం చేద్దాం. పార్టీ కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన వారిని గౌరవించుకుంటామని పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమం అనే పదానికి నిలువెత్తు నిదర్శనం నందమూరి తారకరామారావు. పేదలకు సంక్షేమం అందించడంతో పాటుగా రాజకీయంగానూ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఎన్టీఆర్ తీసుకున్న చొరవను చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి సాధించేలా చేశారు. ఆదరణ, స్కిల్ డెవలప్ మెంట్, స్టడీ సర్కిల్స్, సబ్సిడీ రుణాలు, విదేశీ విద్య, ఇలా చంద్రబాబు అమలు చేసిన పథకాలన్నీ బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేలా ప్రోత్సహించినవే. కానీ నేడు జగన్ రెడ్డి అన్నీ రద్దు చేసి ఉద్ధరించేలా అంటూ పిచ్చి ప్రచారం చేసుకుంటూ బీసీలను దగా చేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ.. నందిని పంది అని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. నాలుగేళ్లుగా సంక్షేమం పేరుతో దగా చేస్తున్నారు. సగానికి పైగా జనాభా ఉన్నప్పటికీ బీసీలకు బడ్జెట్ కేటాయింపులు, అందిస్తున్న సంక్షేమంలో చేస్తున్న మోసాన్ని తెలుసుకున్నపుడే బీసీల బలం జగన్ రెడ్డికి తెలిసొస్తుంది. ఒకే అబద్ధాన్ని పదేపదే చెబుతూ.. బీసీలను ఇంకా వయవంచనకు గురి చేస్తున్నారు. రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 8వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు లాక్కున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కుదించాడు. విద్యా పథకాలు దూరం చేసి చదువుకోకుండా చేస్తున్నాడు. 28 బీసీ పథకాలు రద్దు చేశాడు. అయినా బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడు. బీసీలు అంతా జగన్ రెడ్డి చేస్తున్న దగాపై అవగాహన చెందితే జగన్ రెడ్డికి శ్రీకృష్ణ జన్మస్థానమే దిక్కని తెలిసే బీసీలను విడగొట్టి రాజకీయం చేస్తున్నాడు. మనం అవగాహన చెందడమే కాకుండా, మనతోటి వారికి కూడా జగన్ రెడ్డి దగా గురించి వివరించాలని పిలుపునిచ్చారు. కోనేరు సురేష్ మాట్లాడుతూ.. ఎన్నికల కోసం ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎంత ప్రచారం చేసినా, ఎన్నికల జాబితా సరిగా లేకుంటే ఎవరూ ఏమీ చేయలేమని, ఓటర్ల విషయంలో పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్క సభ్యుడు కూడా తమ పరిధిలోని ఓటర్ జాబితాను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశీలించి జాబితాను సరి చూసుకోవాలి. ఓటర్ జాబితాను మేనిప్యులేట్ చేయడంలో జగన్ రెడ్డి సిద్ధహస్తుడని, దొంగ ఓట్ల చేరికలపై జగన్ రెడ్డి ఎక్కువగా దృష్టిపెట్టినందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

టీటీడీపీ మానవ వనరుల విభాగం ఛైర్మన్ బి రామాంజనేయులు మాట్లాడుతూ.. చంద్రబాబు తన అనుభవంతో బీసీలందరినీ ఏకం చేయాలని భావించి బీసీ సాధికార సమితులకు రూపకల్పన చేశారు. నాయకత్వాన్ని పెంచడం, బీసీల్లో రాజకీయ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలకు జరిగిన అన్యాయం కంటే.. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్యాయమే ఎక్కువ. జనాభాలో 50శాతం ఉన్నప్పటికీ నిధులు సాధించుకోవడంలో వెనుకబడ్డాం. టీడీపీ భూములిచ్చింది. సబ్ ప్లాన్ తో నిధులిచ్చింది. కానీ ఇప్పుడు నిధులు లేవు. భూములు లాక్కుంటున్నారు. బీసీలు ఏకమైతే జగన్ రెడ్డికి చుక్కలు కనిపిస్తాయని తెలిసే కులాల వారీగా విడగొట్టి నకిలీ కార్పొరేషన్లు పెట్టాడు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, నిధులు మళ్లించడం బీసీ ద్రోహం కాదా అని ప్రశ్నించారు. బీసీ సెల్ సాధికార సమితి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ.. బీసీ సెల్ తరఫున మనం ఎన్ని కార్యక్రమాలు చేసినా, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లకుంటే ప్రయోజనం ఉండదు. అందుకే సోషల్ మీడియా వినియోగంపై బీసీలు అవగాహన పొందాలి. గ్రామగ్రామాన ఉండే బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి హెూరెత్తిద్దామని. జగన్ రెడ్డికి బీసీల సత్తా ఏంటో చాటిచెబుదామన్నారు. కార్యక్రమంలో.. నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాం, పెరిక సాధికార సమితి కన్వీనర్ వనపర్తి వీరభద్రరావు (బద్రి) హెచ్ఆర్డి మెంబర్ ఎస్కే సాహెబ్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, బీసీ సెల్ కార్యదర్శి మంగళి ఆదినారాయణ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





చైతన్యరథం

# విధ్వంసంతోనే పాలన ప్రారంభించిన సీఎం జగన్

## టీడీపీ సీనియర్ నేత,మాజీశాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే విధ్వంసంతోనే తన పాలన ఆరంభించాడని, ముఖ్యమంత్రికి చంద్రబాబు, ఆయన ఇల్లు తప్ప రాష్ట్రంలోని ఇతర సమస్యలు కనిపించడంలేదని, క్యాంప్ క్లర్క్ సజ్జల చంద్రబాబునివాసం ప్రభుత్వానిదా..ప్రైవేట్ దా అనిప్రశ్నించడం విచిత్రంగా ఉందని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని సమస్యలతో, ప్రజల బాధలతో జగన్‌కు పనిలేదు. చంద్రబాబునాయుడు ఉంటున్న ఇల్లే అతనికి పెద్దసమస్య. దేశంలో ఏముఖ్యమంత్రి, ఏ ప్రతిపక్షనేతపై జగన్మోహన్ రెడ్డిలా కక్ష సాధింపులకు పాల్పడలేదు. తాను ఉంటున్న ఇంటిని అధికారిక నివాసంగా ప్రకటించాలని 2019నుంచి చంద్రబాబు ప్రభుత్వానికి లేఖలురాస్తున్నా, స్పందించనివారు ఇప్పుడు అదే ఇల్లు అక్రమకట్టడం అనడం సిగ్గుచేటు. జగన్ ప్రతిపక్షనేత హెూదాలో తనకుఉండటానికి ఇల్లు లేదంటే, చంద్రబాబు విజయవాడలోని స్టేట్ గెస్ట్ హౌస్ ని ఆయన నివాసానికి కేటాయించారు. " చంద్రబాబు నివాసం ప్రైవేట్ ఆస్తి అని క్యాంప్ క్లర్క్ సజ్జలకు, ప్రభుత్వానికి బాగాతెలుసు. ప్రజలకోసం, ప్రభుత్వంకోసం చంద్రబాబునిర్మించిన ప్రజావేదిక ప్రభుత్వఆస్తి అనే కదా జగన్ కూల్చేశాడు. ఆదేవిధంగా చంద్రబాబు నివాసాన్ని కూడాకూల్చడానికి ప్రయత్నిస్తే, సదరు భవనం యజమాని కోర్టుకు వెళ్లి స్టేతెచ్చుకున్నారు. అన్నీతెలిసికూడా క్యాంప్ క్లర్క్ నటిస్తున్నాడు. చంద్రబాబు రాజధానిప్రాంతంలో ఉండాలన్న ఆలోచన తో ఉండవల్లిలో అద్దెఇంట్లో ఉంటున్నారు. ప్రతిపక్షనేతగా కూడా ఆయన అక్కడే ఉంటున్నారు. తానునివాసం ఉంటు న్న ఇంటిని అధికారిక నివాసంగా ప్రకటిం చాలని 2019నుంచి ఆయనప్రభుత్వానికి లేఖలు రాస్తూనే ఉన్నారు. ఏనాడూ పాలకులు ప్రతిపక్షనేత లేఖలపై స్పందించింది లేదు. ఈ విషయాలు అన్నీతెలిసిన నయా ఆస్కార్ నటుడు, మాత్రం ఇంకా ఏమీతెలియనట్టే నటిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రతిపక్షనేతహెూదాలో విజయవాడవచ్చి, తనకు ఇల్లులేదు అంటే చంద్రబాబు స్టేట్ గెస్ట్ హౌస్‌ని తననివాసానికి కేటాయించింది నిజంకాదా అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా విశాలదృకృథంతో ఆలోచిస్తే, జగన్ మాత్రం సంకుచిత మనస్తత్వంతో వ్యవ హరిస్తున్నాడు. ఆ క్రమం లోనే చంద్రబాబు ఉంటున్న ఇంటిపై అటాచ్ డ్రామాలు ఆడుతున్నాడు. చంద్రబాబు ఉండేది అద్దెఇల్లు అయితే దానికి ఎప్పుడు డబ్బులుకట్టారు అంటు న్నారు. దానికి సంబంధించిన అద్దె రసీదులు తమవద్దఉన్నాయి. జగన్మోహన్ రెడ్డిలాగా చంద్రబాబు దోపిడీదారు, ఇతరఆస్తులు కబ్జాచేసే కబ్జాకోరుకాదు. ఇడుపులపాయ, పులివెందుల, హైదరాబాద్, తాడేపల్లి, బెంగుళూరులోని జగన్ భవనాలు ఆయన పేరుతోఉన్నాయా? ఆయనభార్య భారతిపేరుతో ఉన్నాయా? బినామీలను అడ్డం పెట్టుకొని బినామీ బతుకుబతికే జగన్, చంద్రబాబు నివాసం అక్రమ కట్టడం అనడం సిగ్గుచేటు ముఖ్యమంత్రి తనగుండెకోస్తే పేదలే కనిపిస్తారు అన్నట్టు మాట్లాడుతున్నాడు. ఇడుపుల పాయలో వందలఎకరాల దళితులభూములు ఆక్రమించుకున్న జగన్, ముఖ్యమంత్రి అయ్యాక ఏనాడైనా ఒక్కఎకరం దళితు లకు ఇచ్చాడా? తాడేపల్లిలో నివాసం ఉంటూ, ఆ చుట్టుపక్కల పేదలుఎవరూ తనకంటికి కనిపించకూడదని వారిని భయపెట్టి, అక్కడనుంచి తరమేసిన జగన్ పేదలపక్షపాతా? జగన్ దేశంలోనే ధనికముఖ్యమంత్రిగా ఉండి, తాడేపల్లిలో కట్టిన ప్యాలెస్, ఇడుపులపాయ, బెంగుళూరు, హైదరాబాద్ లలో కట్టిన ప్యాలెస్‌లలో ఒక్కటైనా జగన్ పేరుతో, ఆయన భార్య భారతిపేరుతో ఉందని క్యాంప్ క్లర్క్ సజ్జల చెప్పగల డా? అలాచెప్పే నైతికత సజ్జలకు, ముఖ్యమంత్రికి ఉన్నాయా? అధికారాన్ని ఉపయోగించి, కనపడిన వాటిని కబ్జాచేస్తూ, బినామీలద్వారా వచ్చిన ఆస్తులతో ఆ ప్యాలెస్ లు కట్టారు తప్ప, ఒక్కటైనా జగన్ తనపేరుతో తనడబ్బుతో ఇల్లుకట్టాడా? బినామీల ద్వారా సంపాదిం చి, బినామీపేర్లతో కట్టినఇళ్లల్లో ఉండే జగన్, అతని అనుచరులు బతుకులు బినామీ బతుకులు కావా అనిప్రశ్నిస్తున్నాం. బెంగుళూరులో జగన్ దని చెబుతున్న ప్యాలెస్, ఆయనకు ఎలావచ్చింది? రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రి ప్రాపర్టీ స్ యాజమాన్యానికి హైదరాబాద్‌లో ఎస్.ఈ.జెడ్ ఇచ్చినదానికి కృతజ్ఞతగా, బెంగుళూరులోని వారి ప్యాలెస్ ను జగన్ కు ఇచ్చారు. హైదరాబాద్ లోటస్ పాండ్ భవనం కూడా జగన్ కు అలా వచ్చిందే. తాడేపల్లిలో ఇప్పుడుజగన్ ఉంటున్న భవనం సీఆర్డీఏ, ఉడా నిబంధనలకు విరుద్ధంగా కట్టిందికాదా? తానునివాసం ఉంటున్న భవనాలు ఎవరివో చెప్పుకోలేని జగన్, చంద్రబాబు అద్దెకుఉండే ఇంటిని అక్రమకట్టడం అనడం సిగ్గుచేటుకాదా అన్నారు. దేశంలో అత్యంతసంపన్నుడైన ముఖ్యమంత్రి పేదవాడా? కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం లో అక్రమాలుజరిగాయని ఎమ్మెల్యే ఆళ్లఫిర్యాదుచేస్తే, జగన్ దానిపై సీఐ డీతో విచారణ జరిపించడం కక్షసాధింపుకాక ఏమవుతుందన్నారు. దేశంలో అత్యంతసంపన్నుడైన ముఖ్యమంత్రి అయిన జగన్ పేదవాడా, తాను పేదలకోసం పోరాడుతున్నాడా అని ప్రశ్నించారు. ఇసుక, మద్యం, ఇతరఖనిజాలలూటీతో వేలకోట్లు కొట్టేస్తున్న జగన్ పేదవాడినని చెప్పడం చూస్తే, నిజంగా ఊసరవెల్లికూడా సిగ్గుపడుతుంది. చంద్రబాబుగానీ, తెలుగుదేశంప్రభుత్వంగానీ ఎప్పుడూ ప్రజలఅవసరాలకోసమే పనిచేశాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి 2018లో ప్రజలనుంచి అభిప్రాయాలు సేకరించినప్పుడు మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్నఆళ్లరామకృష్ణారెడ్డి ఆనాడు ఒక్కఅభ్యంతరంకూడా చెప్పలేదు. 6 సంవత్సరాల తర్వాత తీరుబడిగా ఇప్పుడు ఆయన కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో అక్రమాలుజరిగాయని ఆయనఫిర్యాదుచేయడం...దానిపై ప్రభుత్వం సీఐడీతో దర్యాప్తు చేయించడం కక్షసాధింపుకాక ఏమవుతుంది? ఎవరికైతే లబ్ధికలిగిందో, వారిపేరుతో ఆస్తులుఉంటే క్విడ్ ప్రోకో అంటారని, జగన్ సరికొత్త నిర్వచనం చెబుతున్నారు. ఎవరైనావ్యక్తులు లబ్ధిపొంది, వారికి సంబంధించిన ఆస్తులు, భూములు, భవనాల్ని లబ్ధిచేకూర్చినావారికో, వారి బినామీలకో బదలాయిస్తే, దాన్ని క్విడ్ ప్రోకో అంటారు. జగన్ సంపాదించి న ఆస్తులన్నీ అలావచ్చినవే కదా! ఎన్నికలు దగ్గరకొస్తున్నతరుణంలో, రాష్ట్రంలోని సమస్య లనుంచి ప్రజలదృష్టి మళ్లించడానికి, చంద్రబాబుగారిపై బురదజల్లేందుకే జగన్ ఇలాంటి తప్పుడు కేసులు సృష్టిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డిలాగా ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రతిపక్షనేతపై ఇంతలా కక్షసాధింపులకు పాల్పడిందిలేదు. దేశంలోని అన్నిరాష్ట్రాల్లో ప్రతిపక్షనేతలు, ముఖ్యమంత్రులు ఉన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి లాగా ఏ ముఖ్యమంత్రికూడా ప్రధానప్రతిపక్షనేతపై కక్షసాధింపులకు పాల్పడింది లేదు. జగన్ ప్రభుత్వానికి విధ్వంసం, వినాశనంతప్ప మరోఆలోచనలేదు. చంద్రబాబునాయుడు ఉంటు న్నఇల్లే జగన్ కు అతిపెద్ద సమస్యా? ప్రజలు జగన్ కు అధికారమిచ్చింది ఇలాంటి చిల్లర పనులు చేయడానికేనా అని ప్రశ్నిస్తున్నాం. రాజధాని అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం కాగితాలకే పరిమితమైంది. కాగితాల్లోనే రోడ్డునిర్మాణం ఉంటే, దానిలో ఎవరికి ఎలా లబ్ధికలుగుతుంది? చంద్రబాబు నివాసం ఉంటున్న ఇల్లు లింగమనేని రమేశ్‌ది. ఆయనది కాని ఇల్లు ఆయనకు క్విడ్ ప్రోకోలో వచ్చిందని ఎలా చెబుతారు? రాజధానికి భూములిచ్చిన రైతుల వేదన, రోదన క్యాంప్ క్లర్క్ సజ్జలకు, ముఖ్యమంత్రికి కనిపించవు? చంద్రబాబునివాసమే వారికి ప్రధాన సమస్య. ఇల్లులేకపోతే చంద్రబాబు బస్సు ఉండి పనిచేశారు. జగన్ మాదిరి ప్రజలిచ్చిన అధికారాన్ని విలాసాలకు ఉపయోగించలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏతప్పుచేయని వారిపై, గిట్టనివారిపై అనేకకేసులు పెట్టింది..ఇప్పటికీ పెడుతోంది.



రాజధానిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ అని, సింగపూర్ కంపెనీలకు భూములు కేటాయించారని, ఇష్టమొచ్చినట్టు ఆరోపణలుచేశారు. ఏప్రభుత్వంకూడా గతంలో సీఐడీద్వారా ఇన్నికేసులు పెట్టిందిలేదు. మావద్ద ఉన్నలెక్కలప్రకారమే సీఐడీ ఇప్పటివరకు 150కిపైగా తప్పుడుకేసు లు పెట్టింది. రాజధాని నిర్మాణానికి రైతులు 33వేలఎకరాలు ఇస్తే, వారికి ఇవ్వాల్సినవి సక్రమంగా చెల్లించకుండా, వారిభూములు ఎవరికో ఇస్తామంటే అది న్యాయమా? భూములిచ్చిన రైతులు, వారి వేదన క్యాంప్ క్లర్క్ సజ్జలకు, ముఖ్యమంత్రికి కని పించవు. చంద్రబాబు ఉంటున్న ఇల్లే కనిపిస్తుంది. తెలుగుదేశందెబ్బకు జగన్ కు నిద్రపట్టడంలేదు. అందుకే ఇలాంటివన్నీ వెతికి కోడిగుడ్డుమీద ఈకలుపీకే పనులు చేస్తున్నాడు. గతంలో రాజశేఖర్ రెడ్డికూడా తెలుగుదేశంపార్టీని లేకుండా చేయడానికి ప్రయత్నించి భంగ పడ్డాడు. ఇప్పుడు జగన్ కూడా అదేవిధంగా చేస్తూ, తనలోని భయాన్నికప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. కృష్ణానదికి ఇరువైపులా వందలాది నిర్మాణాలు ఉంటే, ముఖ్య మంత్రికి చంద్రబాబు నివాసముండే ఇల్లుమాత్రమే అక్రమ కట్టడంలా కనిపిస్తుంది. రాష్ట్ర విభజ న తర్వాత చంద్రబాబు బస్సులో ఉండే పాలనచేశారు. కానీ జగన్ విలాసవంతమైన భవనా ల్లో మాత్రమే ఉంటారు. ఆ భవనాలకు వెళ్లడానికి ప్రత్యేక విమానాలు ఉపయోగిస్తారు. ప్రజలు ఇచ్చినఅధికారాన్ని చంద్రబాబు ప్రజలకు, రాష్ట్రానికి మేలుచేయడానికే వినియోగిస్తారు. జగన్ మాత్రం తన విలాసాలకు, దోపిడీకి, అవినీతికి మాత్రమే ఉపయోగిస్తారు. చంద్రబాబు ఇంటిఅద్దె కట్టకపోతే క్యాంప్ క్లర్క్ సజ్జలకు వచ్చిన నొప్పేంటి? అద్దెకట్టక పోతే ఇంటి యజమాని అడుగుతాడు? మొన్నటివరకు జీవో-1తో చంద్రబాబుని అడ్డుకోవడానికి చేయాల్సిన దుర్మార్గాలు అన్నీచేశారు. చంద్రబాబుని అడ్డుకునేందుకు పోలీసుల్ని అడ్డుపెడితే, ఆయన అనపర్తిలో 7కిలోమీటర్లు నడిచివెళ్లి, సెల్ ఫోన్ లైట్ల వెలుతురులో మీటింగ్‌లో పాల్గొ న్నారు. జీవో-1ను అడ్డంపెట్టుకొని వేసిన పాచికలు పారకపోవడంతో, ఇప్పుడు ఇంటిపై పడ్డారు. సంకుచిత మనస్తత్వంతో ఉన్నవారి ఆలోచనలు, పరిపాలన ఇలా సంకుచితంగానే ఉంటుంది." అని ధూళిపాళ్ల తేల్చిచెప్పారు.

# ఇన్నర్‌కు నాలుగు కిలోమీటర్ల అవతలే లింగమనేని భూములు



- ఇన్నర్ అంచున భూములు ఉన్నాయనే సాక్షి కథనం పచ్చి అబద్ధం
- లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో చంద్రబాబు, నారాయణ ముద్దాయిలంటూ వైసీపీ ప్రభుత్వం రాజకీయ డ్రామా
- బ్రిటీష్ కాలం నాటి చట్టాలతో కేసులు పెడుతూ... అటాచ్ మెంట్లు, జీవోలు
- తన భారీ క్విడ్ క్రోపోను ఎదుటువారికి అంటగట్టి పైసాచిక అనందం పొందుతున్న జగన్ రెడ్డి
- వైఎస్ కుటుంబ ఒత్తిడితో గుడ్డి సంతకాలు పెట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జైలుకు వెళ్లింది వాస్తవం కాదా?
- అవినాష్ అరెస్ట్ భయంతో దిక్కుతోచిన స్థితిలో చంద్రబాబుపై తప్పుడు కేసులు

## అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్‌పై ఆరోపణలు - వాస్తవాలు

వైసీపీ ప్రభుత్వం తన పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్‌రెడ్డి అండ్ కో మరో కొత్త డ్రామాకు తెరతీశారు. వాస్తవాలను తొక్కిపెట్టి లేని, వేయని ఇన్నర్ రింగ్‌రోడ్‌లో అవకతవకలు జరిగాయంటూ దుష్ప్రచారం చేయడంతో పాటు ఉండవల్లిలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నివాసం ఉంటున్న అద్దె ఇంటికి అటాచ్‌మెంట్ ఆర్డర్ ఇచ్చారు. వైసీపీ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని అధికార పార్టీ నేతలకు తెలిసినా ఏదో జరిగిపోయిందంటూ బులుగు మీడియా ద్వారా హడావిడి చేసి ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవానికి లింగమనేని రమేష్ అనే వ్యక్తి రాష్ట్ర విభజనకు ముందే గుంటూరు పరిసర ప్రాంతాల్లో భూములు కొన్నారు. విభజనకు ముందు దశాబ్దాల కాలం నాడు మైటాస్ కంపెనీ, ఏసీసీ సిమెంట్స్ కంపెనీ గుంటూరు, మంగళగిరి పరిసర ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేశాయి. ఆ కంపెనీల నుంచి 2011లో లింగమనేని రమేష్ భూములు కొన్నారు తప్ప చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక కొనలేదన్నది బహిరంగ సత్యం. కేవలం రాజకీయ కక్షతో టీడీపీ నేతలకు ఆపాదిస్తూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది. లేని సర్వేలు నెంబర్లు చూపిస్తూ.. ఇన్నర్ రింగ్ రోడ్డుపై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జగన్ అండ్ కో చేస్తుంది. ఎన్నికలకు ముందు రాజధాని అమరావతిలోనే ఉంటుందని చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చాక అమరావతిని విధ్వంసం చేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపణలు చేశారు. కానీ ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరగలేదని సుప్రీం కోర్టు చెప్పింది. అసైండ్ భూములు కొన్నారని తప్పుడు కేసులు పెట్టారు. అసైండ్ భూముల యజమానులు ఆ కేసులకు మాకు సంబంధం లేదని, మేం ఎవరికి ఫిర్యాదు చేయలేదని బహిరంగంగా చెప్పారు. నాలుగేళ్ల నుంచి అమరావతిపై అక్రమ కేసులు పెట్టిన జగన్‌రెడ్డి సాధించిందేంటి? నాలుగేళ్ల నుంచి సీఐడీ విచారణ చేసి కనీసం చార్జ్‌షీట్ కూడా వేయలేకపోయారు. లేని, రాని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్డుపై రాజకీయ ప్రయోజనాల కోసమే కేసులు పెట్టారని కోర్టు సైతం చెప్పింది. అయినా సీఐడీ అధికారులు తీరు మార్చుకోకుండా వ్యవహరించడం దారుణం.




### నేటికి కాగితాలపైనే ఇన్నర్ రింగ్ రోడ్డు

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ప్రస్తుత మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదుదారుడు. అభ్యంతరాలు కోరిన సమయంలో అతను ఎలాంటి అభ్యంతరాలను దాఖలు చేయలేదు. ఎలాంటి అలైన్‌మెంట్ మార్పులను కోరలేదు. ఈ విషయంలో భూములిచ్చిన రైతుల నుంచి కూడా ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. నేటికి ఇన్నర్ రింగ్ రోడ్డు కాగితాలపైనే ఉంది. ఆ ప్రాజెక్టు అమలు కానందున భూసేకరణ జరగలేదు. ఏ భూ యజమానికి చెల్లింపు జరగదు. మార్చి 2018 నుండి మార్చి 2022 వరకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. కానీ 2022 మార్చిలో గౌరవ హైకోర్టు తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చిన తర్వాత ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజల దృష్టిని మళ్లించి రాజకీయ లబ్దిపొందేందుకు మాత్రమే అటాచ్ మెంట్ నాటకం ఆడుతున్నారు.

### ఇన్నర్ రింగ్ రోడ్ వాస్తవాలు - ఆరోపణలు

12/02/2018న జరిగిన 14వ సీఆర్డీయే అధికారిక సమావేశంలో ఇన్నర్ రింగ్ రోడ్డు పొడవు 96.16 కి.మీ., వెడల్పు 75 మీ., మరియు రాజధాని నగర రోడ్ల పొడవు 91.16 కి.మీ. లను ఆమోదించడం జరిగింది. నోటిఫికేషన్ ఇచ్చిన తేదీ నుండి 30 రోజుల పాటు అనగా 17/02/2018 నుండి 18/03/2018 ఆదివారం వరకు ప్రజల నుండి అభ్యంతరాలు/సూచనలను కోరుతూ 17/02/2018న ఏపీ గెజిట్ నెం.139 విడుదల చేసి ఈనాడు, హిందూ పేపర్లలో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మార్చి 18వ తేది ఆదివారం కావడంతో ఆ తేదిని 19 వరకు పెంచి అభ్యంతరాలు స్వీకరించడం జరిగింది. ఈ వ్యవధిలో మొత్తం 1185 అభ్యంతరాలు/సూచనలు అందాయి. అన్ని అభ్యంతరాలు/సూచనలను ఏకీకృతం చేసి, కూలంకషంగా చర్చించి, ఇన్నర్ రింగ్ రోడ్ ప్లాన్ అలైన్‌మెంట్ తుది నోటిఫికేషన్ గెజిట్‌లో ప్రచురించ బడమైంది. ఆమోదించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు పొడవు 96.25 కిలో మీటర్లు, వెడల్పు 75 మీటర్లు.

(ఆధారం: ఇన్నర్ రింగ్ రోడ్ ప్లాన్ అలైన్‌మెంట్ తుది నోటిఫికేషన్ 31/10/2018 నాటి A.P. గెజిట్ నం.850లో ప్రచురించబడింది)

### లింగమనేనిపై ఆరోపణలు - వాస్తవాలు

లింగమనేనికి చెందిన భూమి ఖాజా గ్రామంలోని సర్వే నెం.365లోని 3.78 ఎకరాల భూమి పోకుండా అలైన్‌మెంట్‌లో మార్పు చేశారంటూ వైసీపీ ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి లింగమనేని కుటుంబం ఆధీనంలోని భూములకు అనుకుని అలైన్ మెంట్ లేదన్న విషయాన్ని బెయిల్ పిటిషన్ సందర్భంలో హైకోర్టు ముందుంచారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ఇతరుల భూములకు ఆనుకొని ఉంది. అంతేకాకుండా, లింగమనేనికి చెందిన

- మిగతా తరువాయి పేజీ

# ఇన్నర్‌కు నాలుగు కిలోమీటర్ల అవతలే

# లింగమనేని భూములు

సర్వే నెం. 367 లోని 1.20 ఎకరాలలో ఒక ఎకరం అలైన్‌మెంట్‌లో పోయింది. లింగమనేని కంపెనీలకు చెందిన భూములు ఇన్నర్ రింగ్ రోడ్డులో మొత్తం 14 ఎకరాలు పోయింది. లింగమనేని భూములు ప్రతిపాదిత ఇన్నర్ రింగ్ రోడ్డుకు 4 కి.మీ. నుండి 7 కి.మీ. దూరంలో ఉన్నాయి. వాటిలో ఇప్పటికే కొన్ని భూములను అమ్మివేశారు.

### రామకృష్ణ హౌసింగ్‌పై ఆరోపణలు-వాస్తవాలు

రామకృష్ణా హౌసింగ్ వారికి చెందిన భూములపై ప్రభావం పడని విధంగా అలైన్‌మెంట్ చేశారని జగన్ అండ్ కో మరో ఆరోపణ చేస్తున్నారు. వాస్తవం ఏమిటంటే తుది నోటిఫికేషన్ ప్రకారం చిన్నకాకాని గ్రామం మీదుగా మురుగన్ హోటల్ స్థలానికి సమీపంలోని ఎమ్.ఎఫ్.ఫుడ్స్ నుండి రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్ భూములకు చాలా దూరంలో ఇన్నర్ రింగ్ రోడ్డు వెళు తోంది. చిన్నకాకానిలోని ఎమ్.ఎఫ్.ఫుడ్స్ స్థలం నుండి కాజా, నంబూరు గ్రామాల్లో ఉన్న రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్ భూములు ఇన్నర్ రింగ్ రోడ్డుకు 5.7 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. మాజీ మంత్రి పొంగూరు నారాయణకు ఆర్.కే హౌసింగ్‌తో సన్నిహిత వ్యాపార సంబంధాలు ఉన్నాయని డిఫ్యాక్టో ఫిర్యాదుదారుడు ఆరోపిస్తున్నాడు. రామకృష్ణ హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్‌లో, నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ, లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాయన్నది నిజం కాదు. నారాయణ సంస్థలు రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎటువంటి పెట్టుబడి పెట్టలేదు. రామకృష్ణ హౌసింగ్ ప్రాజెక్ట్‌కు అవతల ఉన్న మొత్తం భూమిని అగ్రికల్చరల్ జోన్‌గా వర్గీకరించే విధంగా కాజా, నంబూరు గ్రామాల్లో జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ ఆమోదించబడిందని.... ఇతరులకు కొత్త లేఅవుట్ ఆమోదించడానికి ఏపీ సీఆర్డీయే కఠినమైన విధానాన్ని రూపొందించారని ఫిర్యాదుదారు ఆరోపించాడు. వాస్తవం ఏమిటంటే... కాజా, నంబూరు గ్రామాలకు సంబంధించి జోనల్ ప్రణాళికలు 2006లో నోటిఫై చేయబడ్డాయి. రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్ వి.జి.టీ.ఎమ్ (విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి) అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, డివిజనల్ ఆఫీస్, గుంటూరు వారి నుండి R.C No.E2-139/2013 తేదీ 20/11/2013న ప్రాజెక్ట్‌కు అనుమతి పొందడం జరిగింది. వి.జి.టీ.ఎమ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌పై ఉత్తర్వులను జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజనల్ అథారిటీ చట్టం- 2014, 5వ షెడ్యూల్ ప్రకారం, సిద్ధం చేసి అనుమతి పొందిన ప్రణాళికలు జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ డిపార్ట్‌మెంట్ ద్వారా మంజూరు చేయబడ్డాయి. అందువల్ల ఏపీ సీఆర్‌డీయే ద్వారా దరఖాస్తు మరియు ఆమోదం ప్రశ్న తలెత్తదు. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామంలోని సర్వే నెం.102లో సుమారుగా 11.14 ఎకరాలు, సర్వే నెం. 132, 135 మరియు పెదకాకాని నంబూరు గ్రామంలోని మరికొన్ని సర్వే నెం.లలో గల భూమి రామకృష్ణ హౌసింగ్ ప్రాజెక్ట్ లో భాగమని, వెబ్ ల్యాండ్ ప్రకారం, ఈ భూములు చుక్కల భూములు, సర్వీస్ ఇనాం భూములు మరియు అసైన్డ్ భూములుగా చూపబడ్డాయి. రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22-A కింద నిషేధిత ఆస్తుల పరిధిలోకి వస్తాయి. అప్పుడు కూడా ఈ ప్రాజెక్టుకు ఏపీసీఆర్‌డీఏ నుంచి అన్ని అనుమతులు వచ్చాయని ఫిర్యాదుదారుడు ఆరోపిస్తున్నారు.




నిజానికి రామకృష్ణ హౌసింగ్ ప్రై.లి. కాజా గ్రామంలోని సర్వే నెం.102 లో గల 11.14 ఎకరాలు ఆరోపించిన సర్వే నంబర్లలో లేదు. ఆ కంపెనీ కాజా గ్రామంలోని సర్వే నెం.102లో 1.19 సెంట్లు మాత్రమే కొనుగోలు చేసింది. ఆ భూమిని సైతం పబ్లిక్ రోడ్డు అభివృద్ధి కోసం 02/01/2016 నాటి డాక్యుమెంట్ నంబర్ 17/2016 ద్వారా గిఫ్ట్ డీడ్ ద్వారా స్థానిక గ్రామ పంచాయతీకి అప్పగించారు. సర్వే నెం.132, 135 మరియు ఇతర సర్వే నంబర్లలోని భూములు రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినవి అన్నది కూడా వాస్తవం. రామకృష్ణ హౌసింగ్ ప్రై.లి. భూములు చుక్కల భూములు, సర్వీస్ ఇనాం భూములు, అసైన్డ్ భూములుగా చూపబడలేదు. రామకృష్ణ హౌసింగ్ ప్రై.లికి సంబంధించిన ప్రాజెక్టుకు సంబంధించి చాలా కాలం క్రితం అనగా 2014కి ముందు రైతులతో అభివృద్ధి ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది.

**ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సమయంలో గౌరవ హైకోర్టు ఆర్డర్‌లోని సారాంశాలు**

(39 NV,J Crl.P.Nos.3811, 3833, 3834 మరియు 3835 ఆఫ్ 2022)

"కమీషనర్/చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నియామకానికి సంబంధించి ఏపీ సీఆర్డీయే చట్టం, 2014లోని సెక్షన్ 21 ఉల్లంఘనలకు సంబంధించిన ఆరోపణలు:

1.మాస్టర్ ప్లాన్ తయారీ, రూపకల్పన నామినేషన్ ప్రాతిపదిక ఇచ్చారు. దీనికి టెండర్లు పిలువలేదు. ప్రతిపాదిత రాజధాని నగరంలో భాగమైన ఇన్నర్ రింగ్ రోడ్‌ను M/s సుర్బోనా జురాంగ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కు అప్పగించడం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధం. "సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ చట్టం మరియు సర్క్యులర్ మార్గదర్శకాల ఉల్లంఘన తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది". కానీ, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పు జరిగిందనే ఆరోపణ వాస్తవమని చెప్పడానికి మొదటి ప్రతివాది (A.P.C.R.D.A) ఎటువంటి భూ సేకరణ చేయలేదు. ఇన్నర్ రింగ్ రోడ్డు మొత్తం కసరత్తు కాగితాలకే పరిమితమైంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రస్తుత ప్రభుత్వం మొత్తం అభివృద్ధిని వదిలివేసింది. అంతేకాకుండా, ఇప్పటి వరకు, ఇన్నర్ రింగ్ రోడ్డుపై ఆరోపించిన అలైన్‌మెంట్ మార్పు కారణంగా డిఫాక్టో ఫిర్యాదుదారు గానీ, బాధితులకు ప్రాతినిధ్యం వహించిన వారు గానీ ఈ విషయంలో ఎలాంటి డిమాండ్‌ను లేవనెత్తలేదు. ఆరేళ్లుగా మాస్టర్ ప్లాన్ తుది నోటిఫికేషన్‌పై ఎవరూ సవాలు చేయలేదు. ప్రత్యేకించి ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రణాళిక ఏ న్యాయస్థానంలోనూ సవాలు చేయలేదు. ఇప్పుడు, సుమారు ఆరేళ్లు గడిచిన తర్వాత... ప్రాసిక్యూషన్ వెర్షన్ ప్రకారం, రాజధానికి భూములిచ్చిన రైతులు డిఫాక్టో ఫిర్యాదుదారైన ప్రస్తుత అధికారపార్టీ ఎమ్మెల్యేను సంప్రదించారు. ఈ వ్యవహారంలో బాధితులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఫిర్యాదుదారుడు పోలీసులకు సమర్పించాడు. ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదుపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రధానంగా పిటిషనర్లకు వ్యతిరేకంగా దురుద్దేశంతో రాజకీయ ప్రతీకారానికి ఉద్దేశించినట్లుగా కనిపిస్తోందని హైకోర్టు తన నివేదికలో తేల్చిచెప్పింది. ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి ఈ ఆరు సంవత్సరాల వ్యవధిలో నేటి వరకు ఎవరూ పోలీసులకు ఎటువంటి నివేదికను సమర్పించలేదు. కానీ ప్రస్తుత డిఫాక్టో ఫిర్యాదుదారైన అధికారపార్టీ ఎమ్మెల్యే 40 NV,J Crl.P.Nos. 3811, 3833, 3834 మరియు 3835/2022 ల పేరుతో పిటీషన్ దాఖలు చేశారు.

### సీఆర్డీయే చట్టాన్ని ఎవరూ తోసిపుచ్చలేరు

సీఆర్డీయే చట్టంలోని సెక్షన్ 146 ప్రకారం లీగల్ ప్రొసీడింగ్ బార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లీగల్ ప్రొసీడింగ్ బార్ నియమాల చట్టం కింద చేసిన నియమాలు లేదా స్టాండింగ్ ఆర్డర్‌ల ప్రకారం... చేసినా లేదా చేయాలనుకుంటున్న ఏదైనా చర్య ప్రభుత్వం లేదా అథారిటీ లేదా అధికారి లేదా వ్యక్తికి వ్యతిరేకంగా ఎటువంటి దావా, ప్రాసిక్యూషన్ లేదా ప్రొసీడింగ్ చేయబడనేరదు. కాబట్టి, పైన పేర్కొన్న సెక్షన్‌ను పూర్తిగా పరిశీలిస్తే ఒక మంచి ఉద్దేశంతో చేస్తున్న పనిపై ఎవరూ కోర్టులో సవాల్ చేయలేరు. అంతేకాకుండా, పిటీషనర్లకు వ్యతిరేకంగా ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు ఏపీ సీఆర్డీయే చట్టం, 2014కు సంబంధించినవని స్పష్టంగా తెలుస్తున్నాయి. కాబట్టి ఏపీ సీఆర్డీయే చట్టంలోని సెక్షన్ 146 కింద కేసును ప్రాథమికంగా పరిగణించవచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రస్తుత కేసులో పిటిషనర్లు/నిందితులు నం.2 నుండి 5 వరకు పోషించిన పాత్రను స్థాపించడానికి ఆధారాలు ఏమీ లేవు. ఇన్నర్ రింగ్ రోడ్డుపై మొత్తం కసరత్తు పేపర్‌లకే పరిమితమైనది. A-2 నుండి A-5 వరకు మాస్టర్ ప్లాన్‌ని రూపొందించడం, రింగురోడ్డు అలైన్ మెంట్ లో కలిసి కుట్ర చేశారని ఆరోపించడం కరెక్టు కాదు. పిటిషనర్‌లను తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని ధృవీకరించడానికి ఈ ఆరోపణ సరిపోదు. అంతే కాకుండా, డిఫాక్టో ఫిర్యాదుదారు ప్రస్తుత ప్రభుత్వ శాసనసభ సభ్యుడు పిటిషనర్లలో కొందరు మాజీ మంత్రులు కాబట్టి రాజకీయకక్ష కోణాన్ని తోసిపుచ్చలేము. అని కోర్టు తన తీర్పులో పేర్కొంది.

### మాజీ మంత్రి నారాయణపై ఆరోపణలు - వాస్తవాలు

శ్రీమతి రమాదేవి W/o శ్రీ పి.నారాయణకు చెందిన సైట్‌లో అపార్ట్‌మెంట్‌ల నిర్మాణ కోసం శ్రీమతి పి.రమాదేవి దరఖాస్తుకు సీఆర్డీయే కమీషనర్ 2022లో వ్రాతపూర్వకంగా ప్రత్యుత్తరం ఇచ్చారు. తాడిగడప మునిసిపాలిటీ పరిధిలోని పోరంకి గ్రామాలలోని సర్వేనం. 488లోని 5.24 ఎకరాలు ఇన్నర్‌రింగ్ రోడ్డు ప్రభావానికి గురౌతున్నాయి. 31/10/2018 గెజిట్ 850లో నోటిఫై చేయబడ్డ 27 రాజధాని నగర రోడ్లు కారణంగా అనుమతి నిరాకరించబడింది.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

> దైవసన్నిధిలోనూ జగన్ గ్యాంగులు తమ నేరబుద్ధిని చూపించుకుంటు న్నాయి. తిరుపతి గంగమ్మ గుడి ఆవరణలో జగన్ పేరు వచ్చేలా జె అక్షరం, గన్ బొమ్మలొచ్చేలా పూలతో అలంకరించడం చూస్తే, ఎంతగా బరి తెగించారో తేటతెల్లమవుతోంది. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



# మంత్రి ఉషాశ్రీని ఇంటికి పంపిస్తాం



రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అవినీతి ఆగడాలు మితిమీరిపోయి మొత్తం లూటీ చేసే కార్యక్రమం చేస్తున్నారని లూటీ మంత్రిని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజల పాలిట వైసీపీ ప్రభుత్వం శాపంగా మారిందని ఇటువంటి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడపడానికి అధికారంలో ఉన్నప్పుడు విశేషంగా కృషి చేశారని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. వైసిపి దాడుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను పరామర్శించడానికి లోకేష్ బాబు వెళ్తే వారి పైనే కేసులు పెట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడం ధ్యేయంగా ఎక్కడ కూడా బహిరంగ సభలు నిరసనలు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు తెలపకుండా నిర్బంధించాలని చీకటి జీవో నెంబర్ 1ని తీసుకొచ్చారని వైసిపి ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజా సమస్యలను, రైతు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి యువతకు భరోసా కల్పించడానికి రాష్ట్రంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ యువగళం అనే పేరుతో 400 రోజుల పాటు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపడితే ఈ అవినీతి వైసిపి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మాట్లాడకుండా మైకులు స్పీకర్లు, పోలీసులు అడ్డుపెట్టుకుని నియంతృత్వ పోకడలు అనుసరిస్తున్నారన్నారు. కుప్పం బహిరంగ సభలో మొదటి రోజే సహకరిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్ర అని గంటపదంగా చెబుతూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకుంటూ వంద రోజులు సందర్భంగా సంఘీభావ పాదయాత్ర నిర్వహించామని ఈ సంఘీభావ పాదయాత్రకు అశేష జనవాహిని రైతులు ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొన్నారు. మరీ ముఖ్యంగా దారి మధ్యలో వైసిపికి ఓటు వేసిన ప్రజలు తనను కలిసి మధ్యలో తమ గోడును వినిపించుకుని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీకి ఓటేసి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని టిడిపి ఇంచార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం విజయయాత్ర



మంగళవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు. నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ హెలెన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు విజయ యాత్రలో పాల్గొన్నారు. ఈ విజయ యాత్రలో బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి సంబంధించిన మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు. మాజీ జడ్పిటిసి సముద్రాల సుధాకర్ నాయుడుతో పాటు తిరుపతి పార్లమెంట్ రైతు విభాగం ఉపాధ్యక్షులు భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు. తప్పకుండా 2024 లో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని హెలెన్ గారు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ సీఎం చంద్రబాబు



ప్రకాశం జిల్లా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ కందుల నారాయణరెడ్డి సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం అందరికి తెలిసినదే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఫోన్‌లో టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితులను వైద్యులతో మాట్లాడి ఆరా తీశారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం



ఈ నెల 18,19 తేదీల్లో ఎస్‌కోట నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఎస్‌కోట టిడిపి ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం విజయనగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రివర్యులు పూసపాటి అశోకగజపతి రాజుని మర్యాదపూర్వకంగా వారి నివాసం వద్ద కలిశారు. అనంతరం అశోక్ బంగ్లా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో జరగనుందని, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సమిష్టి కార్యాచరణలతో జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లాకు వస్తున్నా నారా చంద్రబాబు నాయుడుకి మే 18 తేదీన కొత్తవలస మండలం, చింతలపాలెం వద్ద ఘన స్వాగతం పలికేందుకు జిల్లాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. అదేవిధంగా మే 19 తేదీన ఉదయం 11: 05 గంటలకు శిరికి రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి విద్యార్థుల నుండి వినతిపత్రం అందజేయడానికి మరియు అదేరోజు 12గంటలకు వరకు జీసీ సామాజిక వర్గ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా నుండి వినతిపత్రం అందజేయడానికి జీసీ సామాజిక వర్గ నాయకులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, టీడీపీ మండల అధ్యక్షులు బొద్దల నరసింగరావు, టౌన్ ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గంట పోలు నాయుడు, టీడీపీ నాయకులు కర్రోతు నర్సింగరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు



ఈ నెల 27, 28 తేదీల్లో కడియం మండలంలోని వేమగిరి సమీపంలోని రత్నా ప్లాస్టిక్స్ పక్కన ఉన్న మైదానంలో తెలుగుదేశం పార్టీ మహానాడు జరగనుంది. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడిడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్ (లంక శ్రీను) తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లక్షలాదిగా నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరవుతారని వివరించారు. ప్రస్తుతం మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకునే విధంగా ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, టీడీపీ నాయకులు నల్లం శ్రీను, ముసిని బాబూరావు, మరుకుర్తి రవియాదవ్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, సలాది ఆనంద్, వాపల చిన్నరాజు, విశ్వనాథ రాజా తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## యువనేతకు నీరాజనాలు : వైసీపీలో బేజారు

నారా లోకేష్ యువ గళం పాదయాత్ర వందవ రోజుకు చేరిన సందర్భంలో సంఘీభావంగా సోమవారంనాడు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పార్టీ నేతలు శ్రేణులు ఎంతగానో ఇనుమడించిన ఉత్సాహంతో చేపట్టిన పాదయాత్రలు హోరెత్తించాయి. ఈ హోరును చూసిన అధికారి పార్టీ ఉలిక్కిపడిదనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పాదయాత్ర జోరుతో కంగారుపడిన వైసిపి దిక్కు తోచని స్థితికి చేరిందనడం అక్షరాల సత్యమే అవుతుంది. ఒకప్పుడు పప్పు,పప్పు అని ఎగతాళి చేసినవారికి అది పప్పు కాదు నిప్పు కణిక అని బోధపడింది. నిప్పు కణిక రాను రాను అగ్ని గుండంగా మారి వైసిపి ప్రభుత్వాన్ని నిలువునా దహించి వేయడం ఖాయమని చెప్పక తప్పదు. అధికార పార్టీలో ఇటువంటి భయోత్పాతక పరిస్థితి సృష్టించిన పార్టీ నేతలు, కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అనుమానించాలనుకున్నారు ప్రస్తుతం ఆ యువ రత్నాన్ని చూసి చెమటలు పట్టించుకొనే స్థితికి అధికార పార్టీ నేతలు చేరారు. అధికారులు పోలీసులు సాయంతో ఎవరి పాదయాత్రని అడ్డు చూశారో, ప్రారంభంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడటానికి స్టూల్ ఎక్కబోతుంటే దానిని కూడా లాగేసిన పోలీసులు సైతం పశ్చాత్తాప పడే పరిస్థితి వచ్చింది. ఇక మిగిలిన 299 రోజులు, 2007 కిలోమీటర్లు నడిచి లోకేష్ సృష్టించే ప్రభంజనంలో వైసీపీ పార్టీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని చెప్పటంలో ఎటువంటి అవాస్తవికత లేదు. వైసీపీ తన నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి తీసుకొని వెళ్ళింది. రాష్ట్రంలో పరిస్థితులు ఏమాత్రం బాగాలేవు. సమాజంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేరు. ఉపాధి. ఉద్యోగాలు లేక ఉద్యోగాలు లేక యువత అల్లాడిపోతున్నారు. యువ గళం పాదయాత్రలో లోకేష్ తో పాటు యువత పరుగులు తీస్తుంటే అధికారి పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయనడంలో అనుమానం లేదు. వైసిపి పెద్దలకు తెలియకుండానే వణుకు పుట్టేస్తుంది. అందుకు కారణం లోకేష్ పాదయాత్రకు లభిస్తున్న విశేష స్పందన, ఆదరణ అని చెప్పక తప్పదు ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, పెన్షనర్లకు పెన్షన్లు ఇవ్వకపోతే ప్రజా సంక్షేమం ఎలా అవుతుందో పాలకులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కుప్పలు తెప్పలుగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి సంక్షేమం చేసేస్తున్నామని చెప్పి వాటకి నిధులు లేకుండా చేసి, వాటి పేరుతో తీసుకున్న అప్పులు కూడా బడుగు వర్గాలకు అందకుండా చేయడం ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు. అది ఎటువంటి సంక్షేమమో వైసిపి, ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. కనీసం సమాధానం చెప్పడానికి వాళ్ల వద్ద మాటలు లేవు. అన్నీ నిజాలేనప్పుడు కాదని ఎలా చెబుతారు. మిణుకు మిణుకు అంటున్న దీపానికి రక్షణగా చేతులు పెట్టి నేనున్నా అంటూ భరోసా ఇస్తున్న లోకేష్ కు సమాజంలోని అన్ని వర్గాలనుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుంది. లోకేష్ ను చూడాలని తహతహ లాడుతూ కనిపించగానే జేజేలు కొడుతున్నారు. ఇంకా అధికార పార్టీ మిగిలింది కొద్ది సమయమే. ఈ కొద్ది సమయంలో అయినా ప్రజాహిత పాలన సాగించడానికి వైసిపి అధినేత ప్రయత్నిస్తే బాగుంటుంది. కానీ జగమొండి జగన్ ఇవన్నీ గ్రహిస్తారనుకోవడం పొరపాటే అవుతుంది. ఎందుకంటే ఆయన ధీమాలో, భ్రమలో ఉన్నట్లు చెప్పక తప్పదు.

# వైసిపి పతనానికి నాంది యువగళం పాదయాత్ర

జనవరి 27న లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పుడే, వైసీపీప్రభుత్వ పతనానికి నాంది పలుకుతుందని, రాష్ట్రరాజకీయ ముఖచిత్రం మారడానికి దోహదపడుతుందని ఆనాడే చెప్పామని, టీడీపీ యువనేత ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఘనంగా ఆయనకు స్వాగతం పలుకుతున్నారని, ఆఖరికి జగన్మోహన్ రెడ్డి తనఅడ్డా అని చెప్పుకునే రాయలసీమలో కూడా పిల్లలనుంచి వృద్ధులవరకు లోకేశ్‌ను అక్కున చేర్చుకున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోకేశ్ వేసే ప్రతిఅడుగులో జగన్మోహన్ రెడ్డి పతనం కళ్లకు కట్టినట్టు కనిపి స్తోందన్నారు. జగన్ మాదిరే చంద్ర బాబు ఆలోచించి పాదయాత్ర చేయకుండా జగన్‌ను ఒక్కతొక్కు తొక్కితే ఎక్కడుండేవాడని ఆయన ప్రశ్నించారు. "రాష్ట్రరాజకీయ ముఖచిత్రాన్ని మార్చేదిశగా లోకేశ్ తనపాదం కదుపుతున్నాడు. ఆయన పాదయాత్ర నిన్న 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 10లక్షలమంది ప్రజలు టీడీపీ నిర్వహించిన సంఘీభావయాత్రల్లో పాల్గొన్నారు. టీడీపీ యువ కెరటానికి నిన్న ప్రజలుపలికిన మద్ధతుచూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది. లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రజాగళం యాత్రగామారి, బడుగుబలహీనవర్గాలు, ఎస్సీఎస్టీలు, బీసీ మైనారిటీ ల గొంతుకగా మారింది అనిచెప్పడానికి నిజంగా గర్వపడుతున్నాం. లోకేశ్ వేసే ప్రతిఅడుగు లో జగన్మోహన్ రెడ్డి పతనం కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. యువగళం పాదయాత్ర తన పీఠం కదిలిస్తుందని జగన్ కు ఎప్పుడో అర్థమైంది. ఆభయంతోనే లోకేశ్ కు మైక్ ఇవ్వడానికి, ఆఖరికి నిలబడటానికి స్టూల్ కూడా లేకుండా లాక్కున్నాడు. పనికిమాలిన పోలీసులు కొందర్ని అడ్డంపెట్టుకొని లోకేశ్ ను అడ్డుకోవడానికి జగన్ చేయాల్సిందంతా చేశాడు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర చేయలేదా అని అన్నారు. ఆయన పాదయాత్ర చేసేటప్పుడు టీడీపీ వాళ్లు గానీ, పోలీసులు గానీ ఏఊర్లో అయినా ఒక్కరోజు అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ప్రజల్లోకి వెళ్తే తనకు పుట్టగతులు ఉండవన్న భయంతోనే జగన్ జీవోనెం-1 తీసుకొచ్చాడు. చంద్రబాబు గతంలోనే జగన్ ను ఒక్కతొక్కు తొక్కిఉంటే తానెక్కడ ఉండేవాడని. చంద్రబాబు ఎప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. అధికారుల సాయంతో జగన్‌ని అడ్డుకోవడానికి ప్రయత్నించలేదు. అది చంద్రబాబు వ్యక్తిత్వం అని ఆయన అన్నారు. మాతృదినోత్సవం నాడు తల్లిని పలకరించని, కనీసం సామాజిక మాధ్యమాలద్వారా శుభాకాంక్షలు చెప్పని జగన్, అందరి తల్లులకు బిడ్డ అవుతాడా అని అన్నారు. మాతృమూర్తుల దినోత్సవం నాడు ఇంగితంఉన్నవారు ఎవరైనా తల్లికి నమస్కరించడమో, కనీసంగా శుభాకాంక్షలు చెప్పడమో చేస్తారు. ప్రజలందరికీ బిడ్డనని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి మాత్రం నిన్న తనతల్లి విజయమ్మకు కనీసం ట్వీట్ ద్వారా కూడా మాతృదినోత్సవ శుభాకాంక్షలు కానీ, కృతజ్ఞతలుకానీ చెప్ప లేదు. అలాంటి కసాయికొడుకు రాష్ట్రంలోని అమ్మలకు బిడ్డనంటూ, బడాయి కబుర్లు చెబుతున్నాడు. అమ్మా నువ్వు జన్మనివ్వను ఇవ్వడంవల్లే నేడు ముఖ్యమంత్రిని అయ్యాను, లక్షలకోట్లు కూడబెట్టగలిగాను, ప్రజలసొమ్ము దోచుకొని దేశంలోనే ధనికుడైన ముఖ్యమంత్రిని కాగలిగాను అనే భావనతో జగన్ ఒక్క ట్వీట్ కూడా పెట్టలేదు. కానీ టీడీపీయువనేత నారాలోకేశ్ మాత్రం తనను చూడటానికి వచ్చిన తనకన్న తల్లితో ఉల్లాసంగా గడిపాడు. పాదయాత్రవల్ల తనకాళ్లు బొబ్బలెక్కి నడవడానికి ఇబ్బందిగా ఉన్నకూడా లెక్కచేయ కుండా, తనతల్లి పాదాలకు నొప్పి కలగకూడదని ఆమె షూ లేస్ కట్టా డు. వ్యక్తిత్వం, సున్నితమనస్తత్వం, మంచి తనం, మానవత్వాల కలయిక నారాలోకేశ్. కానీ జగన్మోహన్ రెడ్డి తల్లికి పార్టీలో ఉన్నపదవిని పీకేశాడు. ఆమెను రాష్ట్రంలోనే లేకుండా తరిమే శాడు. చెల్లిని కూడా తనపక్కన లేకుండా పంపించేశాడు. జగన్మోహన్ రెడ్డి పతనం ప్రారం భమైంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు జగన్మోహన్ రెడ్డిని, ఆయన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడం ఖాయం. జగన్ నోటినుంచి వచ్చేవన్నీ అబద్ధాలే. చంద్రబాబు పవన్ కల్యాణ్ కలిస్తే వైసీపీకి డిపాజిట్లురావని పీకే చెప్పడంతో జగన్ నోటికి పని చెబుతు న్నాడు. జగన్మోహన్ రెడ్డి నోటినుంచి వచ్చేప్రతి అక్షరం, ప్రతిమాట పచ్చి అబద్ధమే. ఎవరికీ, ఏనాడు ఇసుమంత మేలు చేయని జగన్ అందరికీ మేలుచేశానని చెప్పడం అబద్ధంకాదా? పొత్తుల గురించి మాట్లాడే నైతికహక్కు జగన్‌కులేదు. తాను సింగిల్ గా వెళ్తానని జగన్ చెప్పడం ఆయన ఇష్టం. ఆయన సింగిల్ గా వెళ్లినా, వాళ్లపార్టీ ఎంపీ గోరంట్ల మాధవ్ లా బట్టలూడదీసివెళ్లినా అది ఆయనిష్టం. ఆయన ఒంటరిగా వెళ్లాలి.. కలిసి వెళ్లాలని ఎవరూచెప్పలేదే? తెలుగుదేశంపార్టీ గానీ, జనసేనగానీ ఎలా వెళ్తే జగన్‌కు ఏంటిబాధ? పవన్ కల్యాణ్ ఏం మాటాడినా ఎందుకు నిద్ర పోకుండా పదేపదే జగన్ ఆయనపేరే తలుచుకుంటున్నాడన్నారు. జనసేన-టీడీపీ కలిసి ఎన్నికల్లో పోటీచేస్తే జగన్‌కు డిపాజిట్లు కూడా రావని ప్రశాంత్ కిశోర్ (పీకే) చెప్పాడు. జగన్ తనఆత్మకంటే ఎక్కువగా నమ్మే ప్రశాంత్ కిశోర్ ఉన్నవాస్తవం చెప్పిన దగ్గరనుంచి జగన్‌కు ఎక్కడలేని భయంపట్టుకుంది. భయంతోకూడిన వెర్రితనంతో చంద్రబాబుని, పవన్ కల్యాణ్ ని, కొన్నిమీడియా సంస్థల్ని ఆడిపోసుకుంటూ విషంకక్కుతున్నాడు. జగన్ ముఖంచూసిన వారంతా అతనిముఖంలో ప్రేతకళ కనిపిస్తోందని చెప్పుకుంటున్నారు. ఎదుటివారిని, ఇతరపార్టీలను విమర్శించే అర్హత, హక్కు జగన్ కు ఎవరిచ్చారని ప్రశ్నిస్తు న్నాం.? టీడీపీపొత్తులపై చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకుంటారు, పవన్ కల్యాణ్ ఎవరితో వెళ్లాలో ఆయన నిర్ణయం తీసుకుంటాడు. వైనాట్ 175 అంటూ ఉత్తరకుమారప్రగల్భా లు పలుకుతున్న జగన్ ఎవరితో పొత్తుపెట్టు కోవాలన్నా, ఎవరూ అతన్నినమ్మేపరిస్థితి లేదు. తాను ఎవరితోపొత్తుపెట్టుకున్నా ఇక్కడ ఎవరికీ ఏమీ పోయేదేంలేదు. తన అడ్రస్, తన పార్టీ అడ్రస్ గల్లంతవుతుంది అన్నభయంతోనే జగన్ ప్రజల్లోకి వచ్చినప్రతిసారి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. దేశమంతా సీబీఐని చూసి భయపడితే, జగన్ ను చూసి సీబీఐఅధికారులు భయపడుతున్నారు. రేపోమాపో సీబీఐ అరెస్ట్ చేసేది చిన్నచేపే. తాడేపల్లి ప్యాలెస్ తలుపులు కొట్టే రోజుదగ్గర్లోనే ఉంది. అన్ని రకాలుగా పతనావస్థకు చేరిన జగన్, చం ద్రబాబు, పవన్ కల్యాణ్ లను తిడుతూ, ఇంకాప్రజల్ని మోసగించడానికి ఎత్తులు, జిత్తులు, పొత్తులు అంటూ కొత్తరాగాలు తీస్తున్నాడు. జగన్ ఎన్నివేషాలేసినా, తలకిందు లుగా తపస్సుచేసినా రాష్ట్రప్రజలంతా నిన్నునమ్మం జగన్" అనే నినదిస్తున్నారని బొండా ఉమా స్పష్టంచేశారు.


బొండా ఉమామహేశ్వరరావు

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



100 రోజుల యువగళం పాదయాత్రకు సంఘీభావంగా నిన్న 10 లక్షల మంది రోడ్డెక్కారు. లోకేష్ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రం మారి. తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైంది. యువగళం ప్రజాగళంగా మారింది. జగన్ పతనం తన కళ్లముందే జరగబోతుంది. - బోండా ఉమామహేశ్వరరావు

## పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వినుకొండ నియోజకవర్గ టీడీపి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ పాదయాత్రకు తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలని పల్నాడు జిల్లా టీడీపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ. వీ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. వినుకొండ పట్టణం నుండి శావల్యాపురం కనకదుర్గమ్మ గుడి వరకు నిర్వహించిన సంఘీభావ పాదయాత్రకు నియోజకవర్గంలోని ఐదు మండలాల, పట్టణ టీడీపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఎండను సైతం లెక్కచేయక పార్టీ జెండా భుజంపై పూని వారి అభిమానాన్ని చాటుకుంటూ పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపి కార్యకర్తల్లో ఉత్సాహం



నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపి యువ నేత యువగళం పాదయాత్రలో పాల్గొని అన్ని గ్రామాలలో నాయకులను కార్యకర్తలను కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇవ్వడంతో టీడీపి కార్యకర్తలు నూతన ఉత్సాహము వచ్చిందని స్థానిక టీడీపి నాయకులు తెలియజేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విసుకు చెందిన ప్రజలు నారా లోకేష్ పర్యటన వల్ల టీడీపి పట్ల మొగ్గు చూపుతున్నారని తెలియజేశారు. నంద్యాల టీడీపి జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుందని టీడీపి నాయకులు వెల్లడించారు.

## ఘనంగా గౌత శిరీష జన్మదిన వేడుకలు



పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జ్ గౌతు శిరీష జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి బాబురావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం మాజీ మంత్రి గౌతు శివాజీ శిరీష జన్మదిన సందర్భంగా గౌతు శిరీష పై రాసిన పాటను ఆలపించారు. పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. కాశీబుగ్గ రామాలయం, పలాస ముత్యాలమ్మ కోనేరు ఆంజనేయ స్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిసి ప్రధాన కార్యదర్శి కామేష్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నవీన్, కుర్మరావు, గాలి క్రిష్ణ, మల్లి, సోమేశ్వరరావు, సత్యం, రవిశంకర్, శ్రీనివాసరావు, అప్పారావు, మోహనరావు, చంద్రరావు, క్రిష్ణమూర్తి, ధనుంజయ, విజయ్, ప్రభు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేయండి



శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గారి ఆధ్వర్యంలో సంఘీభావ యాత్ర నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లె నుంచి ప్రారంభమైన ఈ యాత్ర శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ వరకు కొనసాగింది మొదట గుంటకిందపల్లె ఆంజనేయస్వామి ఆలయంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు, తెలుగుదేశం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పాదయాత్ర చేయడానికి కావాల్సిన శక్తిని నారా లోకేష్‌కు ప్రసాదించాలని వారు స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం గుంటకిందపల్లె నుంచి ఊరందూరు మీదుగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ కూడలి వరకు పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రలో వందలాది మంది తెలుగుదదేశం నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి ఘన స్వాగతం.. పలువురు టిడిపిలో చేరిక



ఈనెల 21 ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రారంభమయ్యే యువగళం కార్యక్రమాన్ని కనువిని ఎరుగని రీతిలో జన ఉప్పెనతో చరిత్ర సృష్టిస్తామని ఆళ్లగడ్డ నుండి అమరావతి వెళ్లే వరకు ప్రజా మద్దతు ఎలా ఉందో నార లోకేష్ మరిచిపోలేని విధంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండల పరిధిలోని చెన్నూరు, ఇసుకపల్లి గ్రామాలలో మంగళవారం ఆమె పర్యటించారు ఈ సందర్భంగా చెన్నూరులో 30 కుటుంబాలు ఇసుకపల్లిలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆమె భర్త భార్గవరాం తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు చైతన్యంతో కదిలి రావాలని తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనకు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం మాజీ మంత్రి సమక్షంలో బండారు కృష్ణమూర్తి మధు సుధాకర్ రామకృష్ణుడు జలంధర్, గోపాల క్రిష్ణుడు, వెంకటరమణ బాలముని వెంకట కృష్ణుడు, వెంకటేశ్వర్లు పెద్ద పుల్లయ్య సుబ్బయ్య, శంకర్, మల్లీ సంజీవ, తో పాటు, ఇసుకపల్లి మరియు చెన్నూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల వేంకటేశ్వర్లుతో పాటు మరో 20 కుటుంబాలు టిడిపి లో చేరడం తో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ బరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటీసి యామ గుర్రప్ప ప్రభుత్వ చవక దుకాణ డీలర్ వెంకటరమణ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శత జయంత్యుత్సవానికి తరలిరావాలి

ఈ నెల 17న పార్లమెంట్ పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాలు, మినీ మహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పోలాకి మండలంలో నిర్వహించిన సంఘీభావ యాత్ర విజయవంతమైందన్నారు. దీనిని జయప్రదం చేసిన టీడీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ పాలన పట్ల రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. విలేకరుల సమావేశంలో జీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్మాన తేజ్కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కత్తెర వెంకటరమణ, సురవరపు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికార ప్రతినిధిగా తిరుమలశెట్టి కోటేశ్వరరావు



తిరుపతి జిల్లా కోట మండలం కోట ప్రాంతానికి చెందిన తిరుమలశెట్టీ కోటేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ పట్టం కట్టింది.గూడూరు నియోజకవర్గం అధికార ప్రతినిధిగా తిరుమలశెట్టి కోటేశ్వరరావు నియమిస్తున్నట్లు గూడూరు నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. కోటేశ్వరరావు ఎంతో కాలంగా పార్టీకి విధేయుడుగా ఉంటూ కష్టపడి పనిచేసే తత్వం అలమర్చుకున్నారని, గతంలో కోట పట్టణ తెలుగు యువతగా,కోట మండలం సోషల్ మీడియా అధ్యక్షులుగా పనిచేసిన పార్టీ పెద్దలు మన్ననలు పొందారని ఇప్పుడు వాకాడు మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన రెడ్డి అభిష్టం మేరకు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు మంగళవారం తెలిపారు. పార్టీ పట్ల అభిమానం, పెద్దలపట్ల గౌరవం ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, సేవ గుణం ఆయన గుణగణాలు పార్టీ పట్ల సేవా భావం కలిగిన కోటేశ్వరరావును పదవి వరించిందని చెప్పుకోవాలి. కోటేశ్వరరావుకు పదవి వరించడంతో గూడూరు నియోజకవర్గ లోని ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ పార్టీకి తన ఎప్పుడు విధేయుడుగా ఉంటూ తన సేవలను ఎల్లప్పుడూ అందిస్తానని పార్టీ పెద్దలకు తమ పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు .తనని గుర్తించి అధికార ప్రతినిధిగా నియమించిన డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

కాంగ్రెస్ పార్టీ నాకు తల్లి లాంటిది. పార్టీకి రాజీనామా చేస్తున్నానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేనెందుకు రాజీనామా చేస్తా. అలాంటి ప్రచారం చేసే వారిపై దావా వేస్తా జాగ్రత్త. నాకు 135 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది.
- డీ.కె. శివకుమార్



# క్యాంపస్ విద్యార్థులపై సస్పెన్షన్ కొరడా!

### హింసలో బయటి వ్యక్తుల ప్రమేయం కాకపుట్టించిన 'ది కేరళ స్టోరీ'

జమ్మూలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ వైద్య కళాశాల (జిఎంసి)లో మత హింసలో దారుణంగా దాడికి గురైన 23 ఏళ్ల విద్యార్థిని, మరో తొమ్మిది మంది విద్యార్థులతో పాటు కళాశాల యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఆది, సోమవారాల మధ్య రాత్రి ఐదుగురు విద్యార్థులను గాయపరిచిన హింసపై అంతర్గత విచారణకు ఆదేశించారు. వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. 'బాయ్స్ హాస్టల్'లో రెండు గ్రూపుల విద్యార్థులు ఒకరితో ఒకరు ఘర్షణ పడ్డారు. ఆదివారం మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థి దీపక్ చందేల్ వివాదాస్పద బాలీవుడ్ చిత్రం ది కేరళ స్టోరీకి సంబంధించిన లింక్‌ను విద్యార్థుల వాట్ఆప్ గ్రూప్‌లో సర్కాస్టిక్ కామెంట్‌తో పోస్టచేయడంతో (మేల్కొల్పడానికి తప్పకుండా చూడవలసిన చిత్రం) ఉద్రిక్తతలు చెలరేగాయని




వర్గాలు తెలిపాయి: మొదటి సంవత్సరం విద్యార్థి అకిబ్ ఇషాక్ పోస్ట్‌పై అభ్యంతరం వ్యక్తంచేస్తూ, ప్రతికూలతను వ్యాప్తి చేయొద్దని దీపక్‌ను కోరారు. ఇది విద్యార్థుల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వెళ్లారని కళాశాల అధికారులు తెలిపారు. దీపక్, అకిబ్ క్యాంపస్‌లో మంచి స్నేహం ఉంది. విద్యార్థులు సాయంత్రం పిక్నిక్ నుండి తిరిగి వచ్చినప్పుడు, దీపక్, కొంతమంది స్నేహితులు సీనియర్లతో కలిసి, తన వాట్సాప్ పోస్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేసిన మొదటి సంవత్సరం విద్యార్థి ఆరిఫ్ గుల్‌ను కూడా ఆపారు. ఇది వాదనకు దారితీసిందని తెలిసింది. ఆరిఫ్‌ను కాపాడేందుకు మరికొంతమంది చేరారు. తర్వాత ఘర్షణలు చెలరేగాయి. దోడా జిల్లాకు చెందిన ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్న హసీబ్‌పై దాడి చేయగా తలకు తీవ్రగాయమైంది. మరో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. మాజీ విద్యార్థి, బయటి వ్యక్తులు సహా కొంతమంది విద్యార్థులు మొదటి గొడవ తర్వాత అర్ధరాత్రి మళ్లీ బాయ్స్ హాస్టల్ సమీపంలోకి వచ్చారని ఆరోపించారు. మెడికల్ ఇంటర్న్‌లకు వసతిగా పనిచేసే భవనం వెలుపల సమూహం సమావేశమైంది. అకస్మాత్తుగా హాస్టల్ లైట్లు ఆరిపోయాయి. గాయపడిన ఇతర విద్యార్థులను ఉధంపూర్‌కు చెందిన అరుణేష్, అనికేత్, జమ్మూలోని బిల్లావర్‌లో నివసిస్తున్న అక్షిత్, కశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలో నివసిస్తున్న ఉమర్‌లుగా గుర్తించారు.

---

## ది కేరళ స్టోరీ వల్ల మల్టీప్లెక్స్‌లు మూత




'ది కేరళ స్టోరీ'ని ప్రదర్శించడం వల్ల మల్టీప్లెక్స్‌లలో ఇతర చిత్రాలపై ప్రభావం పడుతుందని థియేటర్ యజమానులు అంటున్నారు. చెన్నై: వివాదాస్పద చిత్రం "ది కేరళ స్టోరీ" విడుదలపై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో తమిళనాడులోని థియేటర్ల యాజమాన్యాలు ఈ చిత్రాన్ని ప్రదర్శించకూడదని నిర్ణయించుకున్నాయి. అనేక ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫారాలు ఇప్పటికే తమ చెన్నై జాబితాల నుంచి దీనిని తొలగించాయి. రాష్ట్రంలో ముందస్తుగా 13 థియేటర్లలో సినిమాను ప్రదర్శిస్తున్నారు. మల్టీప్లెక్స్‌లలో సినిమా ప్రదర్శించడం వల్ల ఇతర చిత్రాలపై ప్రభావం పడుతుందని థియేటర్ యజమానులు అంటున్నారు. "లా అండ్ ఆర్డర్ ఆందోళనచే మల్టీప్లెక్స్‌ల్లో ప్రదర్శించే ఇతర సినిమాలు దెబ్బతింటాయి. ఇది మా ఆదాయాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నది" అని థియేటర్ ఓనర్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు ఎన్‌డిటివికి తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం ఈ సినిమాను నిషేధించలేదని, ప్రస్తుతం, మణిరత్నం పొన్నియిన్ సెల్వన్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తోంది. ఈ వారం ప్రారంభంలో సినిమాను నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసిన కొద్ది రోజుల తర్వాత "ది కేరళ స్టోరీ" ప్రదర్శనను నిలిపివేస్తున్నట్లు ప్రకటన వెలువడింది..

---

## రిక్రూట్‌మెంట్‌లో రివల్యూషనరీ మార్పులు : ప్రధాని మోదీ

రిక్రూట్‌మెంట్ విధానంలో తమప్రభుత్వం రివల్యూషనరీ పద్ధతుల్ని తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీచెప్పారు. మంగళవారం 'రోజ్‌గార్ మేళా'లో నియామక పత్రాలు అందుకున్న వారిని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ 'రోజ్‌గార్ మేళా'లో 71,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేసినట్లు రిక్రూట్‌మెంట్ సిస్టమ్‌లో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులు అవినీతి, బంధుప్రీతికి తావులేని విధంగా ఉన్నాయని మోదీ నొక్కి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం నుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్‌లో చేశామని, గత తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బీజేపీ హయాంలో చేపట్టిన ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఆయన వివరించారు.

---

## స్కూలుకు బాంబు బెదిరింపు: తల్లిదండ్రులు బేజారు

దక్షిణ ఢిల్లీలోని పుష్ప విహార్‌లోని ఒక పాఠశాలకు మంగళవారం ఉదయం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. దీనితో భయాందోళనలకు గురైన తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటికి తీసుకురావడానికి పాఠశాలకు చేరుకోవడంతో బాంబు నిర్వీర్య దళం సంఘటనా స్థలానికి చేరుకుందని అధికారులు తెలిపారు. సీనియర్ పోలీసు అధికారి ప్రకారం, బెదిరింపు వచ్చిన వెంటనే అమృత పాఠశాలను ఖాళీ చేయించి భవనాలను తనిఖీ చేశారు. కానీ అనుమానాస్పదంగా ఏమీ లభించలేదు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (సౌత్) చందన్ చౌదరి మాట్లాడుతూ, "ఈరోజు (మంగళవారం) ఉదయం 6.33 గంటలకు సాకేత్‌లోని అమృత స్కూల్‌లో బాంబు బెదిరింపు గురించి ఇమెయిల్ వచ్చింది. బాంబు నిర్వీర్య బృందం ద్వారా పాఠశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏమీ దొరకలేదు." విద్యార్థులందరినీ సురక్షితంగా తరలించి వారి తల్లిదండ్రులతో ఇంటికి పంపినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు.

---

# కల్తీ మద్యం కాటుకు 18 మంది మృతి

### తమిళనాడులో రెండు ఘటనలు సీఎం స్టాలిన్ పరామర్శ



ఇండస్ట్రియల్ మిథనాల్ కలిపిన మద్యం సేవించి పలువురు అడ్మిట్ అయిన విల్లుపురం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సోమవారం సందర్శించారు. తమిళనాడు జిల్లాల్లో జంట కల్తీ మద్యం దుర్ఘటనలో మృతుల సంఖ్య 18కి చేరింది. విల్లుపురం జిల్లా మరక్కనానికి చెందిన 13 మంది, చెంగల్పట్టు జిల్లా మధురాంతకంలో ఐదుగురు నకిలీ మద్యం సేవించి చనిపోయారు. డీఎంకే ప్రభుత్వం ప్రతిపక్ష నేతల నుంచి విరుచుకుపడుతోంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేసును క్రైమ్ బ్రాంచ్-క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిబి-సిఐడి)కి బదిలీ చేశారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, కల్తీ మద్యం సేవించి ఆసుపత్రుల పాలైన వారికి రూ.50 వేలు పరిహారం అందజేస్తామని సీఎం ప్రకటించారు. విల్లుపురం జిల్లాలో 47 మంది ఆసుపత్రి పాలైనట్లు సమాచారం. పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. విల్లుపురం ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు సహా 10 మంది పోలీసు అధికారులను నిషేధించారు. అలాగే చెంగల్‌పట్టు పోలీసు చీఫ్ కూడా బదిలీ అయ్యారు. విల్లుపురం, చెంగల్‌పట్టు, కడలూరు జిల్లాల్లో అక్రమ మద్యం ఉత్పత్తిదారుల ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విల్లుపురం జిల్లాలో గత 24 గంటల్లో 55 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు 109 లీటర్ల అక్రమ అరక్‌లు, 420కి పైగా బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కడలూరు పోలీసులు 88 మంది దొంగలపై కేసు నమోదు చేసి వారిలో 22 మందిని అరెస్టు చేయగా, తిరువారూరు పోలీసులు జిల్లాలో 44 మంది దొంగలను పట్టుకున్నారు

---

## ఇతర ప్రాంతాల్లో ప్రాక్టీస్‌కు వైద్యులకు ప్రత్యేక ఐడీ

వైద్య నిపుణులందరూ ఇప్పుడు దేశంలో ప్రాక్టీస్ చేయడానికి ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్యను పొందుతారు, దీనికి ముందు వారు రాష్ట్ర వైద్య మండలితో పాటు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ)లో నమోదు చేసుకోవాలి. ఇటీవలి నోటిఫికేషన్ ప్రకారం, డేటా నేషనల్ మెడికల్ రిజిస్టర్‌లో నవీకరిస్తారు. ఇది ప్రజలకు అందుబాటులో ఉంటుంది. నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్, 2019 కింద గుర్తింపు పొందిన ప్రాథమిక వైద్య అర్హతను పొంది, చట్టంలోని సెక్షన్ 15 కింద నిర్వహించే నేషనల్ ఎగ్జిట్ టెస్ట్‌లో అర్హత సాధించిన ఏ వ్యక్తి అయినా, ఎన్‌ఎంఆర్‌లో రిజిస్ట్రేషన్ మంజూరు చేయడానికి అర్హులని పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఐరాస వలస విభాగానికి తొలి మహిళా డైరెక్టర్ జనరల్ ఐక్యరాజ్య సమితి వలస విభాగమైన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం) డైరెక్టర్ జనరల్‌గా అమెరికాకు చెందిన యామీ పోప్ ఎంపికయ్యారు. ఈ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఓ మహిళ ఎంపికవ్వడం ఇదే తొలిసారి.



# అమెరికా 'విధ్వంసక' మోహరింపు

**న్యూ స్టార్ట్ ఒప్పందం నుంచి రష్యా వైదొలగిన నేపథ్యం**
**రష్యాపై ఒత్తిడి పెంచే యత్నం**
**ప్రపంచంలోనే అత్యధిక అణ్వాయుధాలున్న దేశం రష్యా**



అణుఒప్పందంపై ప్రపంచదేశాల మధ్య కుదిరిన న్యూ స్టార్ట్ ఒప్పందం నుంచి తప్పుకుంటున్నట్లు రష్యా ప్రకటించిన నేపథ్యంలో అమెరికా కూడా అదే దారిలో ప్రయాణించనుంది. తన అమ్ముల పొదిలో ఉన్న 1.419 అణు వార్‌హెడ్లను మోహరించినట్లు అమెరికా ప్రకటించింది. తద్వారా రష్యాపై ఒత్తిడి తీసురావాలనేది అమెరికా ప్రయత్నం. అందులో భాగంగానే రష్యాకు సంబంధించి వార్‌హెడ్ల డేటాను కూడా విడుదల చేయాలని అమెరికా కోరింది. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, న్యూ స్టార్ట్ ఒడంబడిక కింద దాని కట్టుబాట్లలో భాగంగా సమాచారాన్ని పబ్లిక్‌గా విడుదల చేస్తున్నట్లు తెలిపింది. దీన్ని బట్టి డేటాను భాగస్వామ్యం చేయకూడదనే మునుపటి నిర్ణయాన్ని రివర్స్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. అణు ఒప్పందం నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన తరువాత అణ్వాయుధ సమాచారాన్ని అమెరికాకు పంపడం రష్యా విరమించుకుంది. రష్యా యార్స్ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి కసరత్తులను ప్రారంభించింది. 'అణు ఆయుధ దేశాల మధ్య పారదర్శకతను తప్పుగా భావించడం, తప్పుగా లెక్కించడం, ఖరీదైన ఆయుధాల పోటీల సంభావ్యతను తగ్గించడానికి యుఎస్ చాలా విలువైనదిగా చూస్తోం'దని ఒక ప్రతినిధి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం 2011లో అమల్లోకి వచ్చింది. 2021లో ఈ ఒప్పందాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగించారు. అమెరికా, రష్యా మోహరించే వ్యూహాత్మక అణు వార్‌హెడ్ల సంఖ్య, అలాగే భూమి, జలాంతర్గామి ఆధారిత క్షిపణులు, వాటిని బట్వాడా చేయడానికి బాంబర్ల విస్తరణను పరిమితం చేస్తుంది. కానీ గతేడాది 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై మాస్కో పూర్తి స్థాయి దాడి చేసినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాల్లో తీవ్ర క్షీణత నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒప్పందంలో రష్యా భాగస్వామ్యాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మార్చిలో మాస్కో ఎలాంటి ప్రకటనలు చేయలేదని, ఒప్పందంలోని ఇతర కీలక నిబంధనలు అమలు చేయడం లేదని వాషింగ్టన్ పేర్కొంది. కానీ వివరించలేదు. మోహరించిన న్యూక్లియర్ వార్‌హెడ్లతో పాటు యుఎస్ వద్ద 662 మోహరించిన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎంలు), జలాంతర్గామి ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు (ఎసఎలఎబీఎంలు), భారీ బాంబర్లున్నాయని తాజా గణాంకాలు చూపిస్తున్నాయి. న్యూ స్టార్ట్ కింద అణు వార్‌హెడ్ల విస్తరణను 1.550కి, సుదూర క్షిపణులు, బాంబర్ల మోహరింపును 700కి పరిమితం చేయాలని రెండు దేశాలు అంగీకరించాయి. తనిఖీలు కూడా ఒప్పందంలో భాగంగా ఉన్నాయి కానీ కరోనా-19 మహమ్మారి సమయంలో తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. తనిఖీలను పునఃప్రారంభించడంపై చర్చలు 2022 నవంబర్‌లో జరగాల్సి ఉంది. అయితే ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు ప్రకటిస్తోందనే నెపంతో రష్యా ఆకస్మికంగా వాటిని రద్దు చేసింది. ప్రపంచంలోని అణు వార్‌హెడ్లలో దాదాపు 90 శాతం అమెరికా, రష్యాలవే ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దాదాపు 6.000 వార్‌హెడ్లతో రష్యా ప్రపంచంలోనే అతిపెద్ద అణ్వాయుధాల నిల్వ ఉంది.

## హాస్టల్‌లో అగ్నిప్రమాదం... ఆరుగురు ఆహుతి

న్యూజిలాండ్ రాజధానిలోని హాస్టల్‌లో ఆదివారం రాత్రిపూట అగ్ని ప్రమాదం సంభవించింది, కనీసం ఆరుగురు మరణించారు. ఇతరులు నాలుగు అంతస్తుల భవనం నుంచి కట్టుబట్టలతో కిందకు వచ్చేశారు. దగ్ధమైన భవనంలో ఇంకెవరైనా ఇరుక్కుని ఉన్నారేమో పరిశీలించాల్సి ఉందని అధికారి ఒకరు తెలిపారు ఎందుకంటే పై అంతస్తులోని పైకప్పు కూలిపోయి శిథిలాలు కిందికి తెచ్చి, ఆ ప్రాంతాన్ని అసురక్షితంగా మార్చాయి. 52 మంది భవనం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

## ఇమ్రాన్‌కు ఊరటపై 'సంకీర్ణం' కినుక



ఇమ్రాన్‌కు ఊరటపై 'సంకీర్ణం' కినుక: 'సుప్రీం' ఎదుట నిరసన పాకిస్తాన్ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులకు నిరసనగా సోమవారం పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ నాయకుడు మర్యం నవాజ్ షరీఫ్, జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం-ఫజల్ చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ సుప్రీంకోర్టు వెలుపల పాలక సంకీర్ణ సిట్‌లో పాల్గొన్నారు. అనేక కేసుల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఊరటనివ్వడాన్ని వారు తప్పుపట్టారు. అంతకుముందు, ఫెడరల్ క్యాపిటల్‌లో 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ, పీఎంఎల్-ఎన్, జేయుఐ-ఎఫ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ)కి చెందిన ప్రదర్శనకారులు రెడ్ జోన్‌లోకి ప్రవేశించారు. సుప్రీంకోర్టు ముందు ఒక వేదికను ఏర్పాటు చేశారు. 13 రాజకీయ పార్టీల పాలక కూటమి అయిన పీడీఎం చీఫ్ ఫజ్లుర్ రెహ్మాన్, ఖాన్‌కు సౌకర్యాలు కల్పించినందుకు పాకిస్తాన్ చీఫ్ జస్టిస్ (సీజేపీ) ఉమర్ అటా బండియాల్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు వెలుపల నిరసనను శుక్రవారం ప్రకటించారు.

## ఇమ్రాన్‌ఖాన్‌ను బహిరంగంగా ఉరితీయాలి

ప్రతిపక్ష నేత రాజా రియాజ్ అహ్మద్ ఖాన్ సంచలన ప్రకటన చేయడంతో పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో కలకలం కలిగింది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను బహిరంగంగా ఉరి తీయాల్సి ఉందని, న్యాయమూర్తులు తనకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన వివాదాస్పదంగా పేర్కొన్నారు. "కోర్టులు ఆయన్ని అల్లుడు లాగా స్వాగతిస్తున్నాయి.. న్యాయమూర్తులు అతని పట్ల చాలా సంతోషంగా ఉంటే, వారు పీటీఐలో చేరాలి" అన్నారాయన.

# ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో రక్తపాతం



ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉన్న వాయువ్య పాకిస్తాన్‌లో బొగ్గు గని యాజమాన్య హక్కులపై రెండు తెగల మధ్య గంటల తరబడి జరిగిన రక్తపాత ఘర్షణలో కనీసం 15 మంది మరణించార అనేక మంది గాయపడ్డారని, పోలీసులు మంగళవారం తెలిపారు. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని దారా ఆడమ్ ఖేల్‌లో సోమవారం గని సరిహద్దు ఫిక్సింగ్‌పై సన్నీ ఖేల్, జర్ఘున్ ఖేల్‌లకు చెందిన సాయుధ వ్యక్తులు ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారని స్థానిక పోలీసు అధికారి మునవర్ ఖాన్ తెలిపారు. రెండు తెగలు పోరాటాన్ని ఆపడానికి నిరాకరించడంతో పరిస్థితిని నియంత్రించడానికి దళాలను పిలిపించారని ఆయన చెప్పారు. బొగ్గు గనులలో పేలుళ్లు పాకిస్తాన్ అంతటా ప్రతి సంవత్సరం అనేక మందిని చంపినప్పటికీ, ఇటువంటి హింసాత్మక ఘర్షణలు చాలా అరుదు. బొగ్గు గనులు పాకిస్తాన్ అంతటా ఉన్నాయి.

# క్షమాభిక్షలో 13,500 ఆయుధాలు సేకరణ

హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఆటోమేటిక్ ఆయుధాలు, యాంటీ ట్యాంక్ రాకెట్ లాంచర్లు సహా ఆయుధాలు ప్రజలు అప్పగించారని, దాదాపు 13,500 ఆయుధాలు ఆదివారం సెర్బియా అధికారులు ప్రదర్శించారు. ఈ నెల సామూహిక కాల్పుల విరమణ తరువాత ప్రజలు క్షమాభిక్ష కంద ఈ ఆయుధాలు అప్పగించారు. రెండు సామూహిక కాల్పుల్లో 17 మంది మరణించారు, వారిలో చాలా మంది పిల్లలు మరణించిన తరువాత తుపాకులపై అణిచివేతలో భాగంగా పౌరులు నమోదు చేయని ఆయుధాలను అందజేయడానికి లేదా జైలు శిక్షలను ఎదుర్కోనేందుకు అధికారులు ఒక నెల క్షమాభిక్ష వ్యవధిని ప్రకటించారు. రాజధాని బెల్‌గ్రేడ్‌కు దక్షిణంగా 50 కిలోమీటర్ల (30 మైళ్లు) దూరంలో ఉన్న స్మెడెరెవో పట్టణానికి సమీపంలో ఆయుధాల ప్రదర్శన కోసం పాపులిస్ట్ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ వుసిక్ ఆదివారం నాడు ఉన్నత పోలీసు అధికారులతో కలిసి వెళ్లారు. సేకరించిన ఆయుధాల్లో దాదాపు సగం చట్టవిరుద్ధమైనవని, మిగిలిన సగం రిజిస్టర్డ్ ఆయుధాలని, అయినప్పటికీ పౌరులు అందజేసినట్లు వుసిక్ చెప్పారు.

## 74 రోజులు నీటి అడుగున ఉన్న ప్రొఫెసర్



ఫ్లోరిడా యూనివర్శిటీ ప్రొఫెసర్ జోసెఫ్ డిటూరి జూల్స్ అండర్ సీ లాడ్జ్‌లో 74 రోజుల పాటు నీటి అడుగున జీవించి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టారు. 'ప్రాజెక్ట్ నెప్ట్యూన్' ద్వారా డిటూరి వైద్య, సముద్ర పరిశోధనలను మిళితం చేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వడం, విపరీతమైన వాతావరణాలకు మానవ శరీరం ప్రతిస్పందనను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుని ఈ ప్రయోగం చేశారు.